# తగ్గేదేలే అంటున్న బెల్ట్ షాపులు








4 లో

**- వైన్ షాపులకు అనుబంధంగా బెల్టు షాపులు - అక్రమంగా సిట్టింగ్‌ల ఏర్పాటు - పేరుకే కిరాణం..కానీ అమ్మేది మధ్యమే !- పచ్చని సంసారాల్లో చిచ్చు -గుప్పుమంటున్న గుడుంబా - స్వతంత్ర,గణతంత్ర,గాంధీ జయంతి సెలవు దినాల్లో జోరుగా విక్రయాలు - నిద్రావస్థలో అబ్కారీశాఖ**

ఆదిలాబాద్-మంచిర్యాల
నేటి దినపత్రిక
సూర్య
www.suryaaa.com
♦ నిర్మల్ ♦ కొమురంభీం ఆసిఫాబాద్
బుధవారం 08 జనవరి 2025 , పేజీలు 08



# విద్యార్థులు చదువుతోపాటు క్రీడారంగంలో రాణించాలి







## - జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**ఆసిఫాబాద్ ప్రతినిది,సూర్య మేజర్ న్యూస్**

విద్యార్థులు చదువుతో పాటు క్రీడారంగంలో రాణించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని గిరిజన సంక్షేమ బాలికల ఆదర్శ క్రీడా పాఠశాల మైదానంలో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వసతి గృహాల ప్రీ మెట్రిక్, పోస్ట్ మెట్రిక్ విద్యార్థులకు నిర్వహిస్తున్న క్రీడా పోటీలను క్రీడాజ్యోతిని వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కొనసాగుతున్న పోటీలలో భాగంగా ప్రైవేట్ అథ్లెటిక్, వాలీబాల్, కబడ్డీ, ఖో ఖో విభాగాలలో వసతి గృహాల ప్రీ మెట్రిక్, పోస్ట్ మెట్రిక్ విద్యార్థులకు పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించి పోటీలలో మెరుగైన ప్రతిభ కనబరచాలని తెలిపారు. క్రీడలతో స్నేహభావం, గెలుపు ఓటములను సమానంగా తీసుకోవడం, ఏకాగ్రత పెరుగుతుందని, శారీరక ఆరోగ్యం, మానసిక ఉల్లాసం కలుగుతాయని తెలిపారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడారంగంలో రాణించాలని, క్రీడలతో క్రమశిక్షణ అలవడుతుందని తెలిపారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను రాష్ట్రస్థాయి పోటీలకు పంపించడం జరుగుతుందని, విద్యార్థులు రాష్ట్రస్థాయిలో క్రీడా నైపుణ్యత ప్రదర్శించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి సజీవన్, గిరిజన సంక్షేమ క్రీడల అధికారి మీనారెడ్డి, వసతి గృహాల సంక్షేమ అధికారులు, వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

### ఇసుక తరలిస్తున్న

# ట్రాక్టర్ పట్టివేత




**జన్నారం, జనవరి 07, సూర్య మేజర్ న్యూస్ :**

జన్నారం అటవీ డివిజన్ ఇందన్ పల్లి రేంజ్ పరిధిలోగల మల్లాపూర్ వాగులో నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ను మంగళవారం ఉదయం తమ సిబ్బంది పట్టుకోవడం జరిగిందని రేంజ్ ఆఫీసర్ కారం శ్రీనివాస్ తెలిపారు. తమ సిబ్బంది కళ్ళు కప్పి ఇసుకను తరలిస్తున్నట్లు సమాచారం రావడంతో అక్కడికి వెళ్లి చూడగా వాగులో ఇసుక ట్రాక్టర్ ఉందని దాన్ని పట్టుకొని రేంజ్ కు తరలించడం జరిగిందని తెలిపారు. ఇసుక ట్రాక్టర్ మల్లాపూర్ కు చెందిన వ్యక్తిదని తెలిసిందని తెలిపారు.



## ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా

# లాభాపేక్ష లేకుండా సంక్షేమ సేవలు

## - జిల్లా కలెక్టర్ కుమార్ కుమార్ దీపక్

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా ఎలాంటి లాభాపేక్ష లేకుండా ప్రజా సంక్షేమం కోసం సేవలు అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్, రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా అధ్యక్షుడు కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం మంచిర్యాల పట్టణంలోని చున్నంబట్టివాడలో గల ఆనంద నిలయంలో ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ ఆధ్వర్యంలో జిల్లాలోని రెడ్ క్రాస్ సొసైటీకి అందించిన బ్లడ్ డొనేషన్ క్యాంపర్ వాహనాన్ని ఐ.ఓ.సి.ఎల్. డి.జి.ఎం. కైలాష్ కాంత్, రెడ్క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ కంకణాల భాస్కర్రెడ్డిలతో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా శాఖ ఆధ్వర్యంలో గత 15 సంవత్సరాలుగా సేవలు అందించడం జరుగుతుందని, జిల్లాలోని డయాలసిస్, సికిల్సెల్, తలసేమియా వ్యాధిగ్రస్తులు, గర్భిణులు, ప్రమాదాలలో గాయపడిన వారికి అత్యవసర సమయాలలో రెడ్ క్రాస్ సొసైటీ రక్తదాన శిబిరం నుండి రక్తాన్ని అందించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో వైద్య రంగాన్ని అభివృద్ధి చేయడం జరుగుతుందని, ఈ నేపథ్యంలో ప్రభుత్వ వైద్య కళాశాల, ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం జరుగుతుందని, త్వరలోనే సేవలు అందుబాటులో ఉంచేందుకు చర్యలు తీసుకుంటామని,



వీటితో పాటు లక్షెట్టిపేట మండల కేంద్రంలో 100 పడకలతో సామాజిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.

మిగితా 2 లో

### కరెంట్ కోసం బెల్లంపల్లిలో

# రాస్తారోకో

## - సింగరేణి రిటైర్డ్ కార్మికుల క్వార్టర్లకు విద్యుత్తు నిలిపివేత



**బెల్లంపల్లి, సూర్య మేజర్ న్యూస్:**

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలో సింగరేణి క్వార్టర్లకు యాజమాన్యం విద్యుత్ తొలగింపు పై గందరగోళం నెలకొంది. ఉచితంగా కరెంట్ సరఫరా చేయాలని సింగరేణి రిటైర్డ్ కార్మికులు, ప్రజలు ఆందోళన బాట పట్టారు. పట్టణంలోని కన్నాల బస్తీ, టేకుల బస్తీ, ఇతర బస్తి ప్రజలు మంగళవారం మార్కెట్ రోడ్ వద్ద ఆందోళనకు దిగారు. రోడ్డుపై బైఠాయించి ఉచితంగా విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వానికి అప్పగించిన సింగరేణి క్వార్టర్లకు యజమాన్యం విద్యుత్తు నిలిపివేసిన నేపథ్యంలో పలు బాధిత బస్తీల ప్రజలు, యువకులు పలువురు నాయకులు ఒకటై యజమాన్యం వైఖరిని నిరసిస్తూ రాస్తారోకో చేపట్టారు. సింగరేణి యాజమాన్య, అధికారుల తీరుపై మండిపడ్డారు. తన ఉద్యోగ జీవితకాలం సింగరేణి అభివృద్ధి కోసం పాటుపడిన రిటైర్డ్ కార్మిక కుటుంబాలకు యజమాన్యం విద్యుత్ నిలిపివేయడం అమానుషమని మాజీ కౌన్సిలర్ పొట్ల సురేష్, కాంగ్రెస్ ముస్లిం మైనార్టీ వెల్ఫేర్ సంఘం నాయకులు అమానుల్లా ఖాన్, కాంగ్రెస్ మైనారిటీ పట్టణ అధ్యక్షుడు గౌస్ విమర్శించారు. సింగరేణి క్వార్టర్లకు తొలగించిన విద్యుత్తును పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఉచితంగా 200 యూనిట్ల పవర్ అందించాలని కోరారు. రిటైర్డ్ కార్మికుల పట్ల మానవత్వంతో వ్యవహరించాలన్నారు. ఇంతకాలం సింగరేణి సంస్థకు చేసిన సేవలను యజమాన్యం పరిగణలోకి తీసుకోవాలని అన్నారు. కార్మికుల ఇండ్లకు కరెంటు తొలగింపు పై ప్రజా ప్రతినిధులు, కార్మిక సంఘాల నాయకులు స్పందించాలని డిమాండ్ చేశారు. బేషరతుగా కరెంటు తొలగించిన ఇండ్లకు వెంటనే ఇవ్వాలని విజ్ఞప్తి వేశారు. విద్యుత్ కటింగ్ ఉపసంహరించుకోవాలని కోరారు. ఎమ్మెల్యే గడ్డం వినోద్ జోక్యం చేసుకొని విద్యుత్ పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలని కోరారు. లేనియెడల దశలవారీగా అన్ని బస్తీల ప్రజలు అందరూ ఒక్కటై ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ తొంగల మల్లేష్, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ ఆకుల సత్యనారాయణ, రిటైర్డ్ కార్మికులు, బాధిత బస్తీల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా లాభాపేక్ష లేకుండా సంక్షేమ సేవలు

**- జిల్లా కలెక్టర్ కుమార్ కుమార్ దీపక్**

**మొదటి పేజీ తరువాయి...**



సొసైటీ ఆధ్వర్యంలో 3 నెలలకు ఒకసారి రక్తదాన శిబిరం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఐ.ఓ.సి.ఎల్. రాష్ట్ర ఈ.డి. & ఎస్. హెచ్. బి. అనిల్ కుమార్ సహకారంతో సి.ఎస్.ఆర్. నిధుల నుండి రెడ్ క్రాస్ సొసైటీ రక్త నిధి కేంద్రానికి 50 లక్షల రూపాయల విలువ గల బ్లడ్ డొనేషన్ క్యాంపర్ బొలెరో వాహనం, ఆటోమేటెడ్ ఎలిసా ప్రాసెసర్, రీడర్, బ్లడ్ కనెక్షన్ మానిటర్, బ్లడ్ ట్యూబ్ సిలర్, బ్లడ్ స్టోరేజ్ రిఫ్రిజిరేటర్ ను అందించడం అభినందనీయమని తెలిపారు. అనంతరం రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో స్వయం ఉపాధి పథకంలో భాగంగా ఏర్పాటు చేసిన ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించారు. ఐ.ఓ.సి.ఎల్. డి.జి.ఎం. మాట్లాడుతూ ఒక్క మంచిర్యాలలోనే కాకుండా మరో 5 జిల్లా ప్రాంతాలలో సి.ఎస్.ఆర్. నిధుల నుండి తలసేమియా, సికిల్ సెల్ వ్యాధి నిర్మూలన చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐ.ఓ.సి. ఎల్. రామగుండం ఇన్చార్జ్ ఆసిఫ్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా ప్రధాన కార్యదర్శి చందూరి మహేందర్, రాష్ట్ర కమిటీ సభ్యులు వి.మధుసూదన్రెడ్డి, కోశాధికారి సత్యపాల్రెడ్డి, కమిటీ సభ్యులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చైనామాంజా అమ్మితే కఠిన చర్యలు

**- మండలంలో ఆకస్మిక తనిఖీలు - చైనా మాంజ గురించి పోలీసుల అవగాహన కార్యక్రమాలు**

**కడెం,జనవరి 8, సూర్య మేజర్ న్యూస్ :**

సంక్రాంతి పండగ వచ్చిందంటే గాలిపటాలతో చిన్నపిల్లలు చిందులు వేస్తూ గాలిపటాలని ఎగరవేస్తు ఉంటారు. ఈ గాలిపటాలకు మాంజతో పాటు, చైనా మాంజను వాడుతూ ప్రాణాల



మీదికి తెచ్చుకుంటున్నారు. ఈ చైనా మాంజను రాష్ట్ర ప్రభుత్వం నిషేధించిన ఈ గాలిపటాలు అమ్మేవారి సైతం చాటు మార్గాన పిల్లలకు అమ్ముతూ మనుషులతో పాటు పక్షుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. కావున చైనామాంజా వాడొద్దని, దానిని అమ్మినా, నిల్వ చేసినా, రవాణా చేసినా చట్ట ప్రకారం శిక్షలు తప్పవని కడం ఎస్సై ఎం .కృష్ణ సాగర్ రెడ్డి హెచ్చరించారు. చైనీస్ మాంజా వాడకం వల్ల కలిగే అనర్థాలపై అందరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. కేంద్ర పర్యావరణ చట్టం (నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్-2016) ప్రకారం చైనా మాంజా వాడకాన్ని నిషేధించినట్లు తెలిపారు. చైనా దారం అమ్మకం గురించిన వివరాలు తెలిస్తే 8712659525 నెంబర్ కి తెలుపలని కోరారు. ఈ రోజు ఎస్సై ఎం . కృష్ణ సాగర్ రెడ్డి ల ఆధ్వర్యంలో ఆకస్మిక తనిఖీలు చేయడం జరిగినది. ఈ తనిఖీల లో భాగంగా మండలం లోని షాప్ లలో, గాలిపటాలు అమ్మే షాప్ లలో తనిఖీలు నిర్వహించరు. అనంతరం చైనా మాంజ గురించి స్కూలు పిల్లలకు మరియు ప్రజలకు అవగాహన కల్పించారు. చైనా మాంజా అమ్మినా, నిలువ చేసినా, రవాణా చేసినా అదే విధంగా మాంజా వాడకం వల్ల మనుషులకు, పక్షులకు హాని జరిగినా కఠిన చర్యలు తీసుకొనబడును అని ఎస్సై ఎం . కృష్ణ సాగర్ రెడ్డి హెచ్చరించారు.

**డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ**

# ప్రక్రియ నిలిపివేయాలి

**- ఆదివాసి నాయక్ పోడ్ సేవా సంఘం డిమాండ్**

**మందమర్రి, జనవరి 7, సూర్య మేజర్ న్యూస్.**

పట్టణంలో బుధవారం ప్రభుత్వం తలపెట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ ప్రక్రియను వెంటనే నిలిపివేయాలని ఆదివాసీ నాయకులు, సేవా సంఘం నాయకులు డిమాండ్ చేస్తూ



మంగళవారం మండల తహశీల్దార్ సతీష్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆదివాసి నాయక్ పోడ్ సేవా సంఘం నాయకులు పాలమాకుల బీమ్ సేన్,మేసినేని అరుణ్ కుమార్,లౌడం రాజ్ కుమార్లు మాట్లాడుతూ ఏజెన్సీ నిబంధనలకు విరుద్ధంగా లబ్ధిదారులను ఎంపిక చేసి ఇండ్ల పంపిణీకి సిద్ధమయ్యారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏజెన్సీ ప్రాంతంలో గ్రామసభలు, సమావేశాలు నిర్వహించి లబ్ధిదారుల ఎంపిక చేయాల్సి ఉండగా,అందుకు విరుద్ధంగా లబ్ధిదారులను ఎంపిక చేసారని ఆరోపించారు. నిబంధనలకు విరుద్ధంగా ఎంపిక చేసిన లబ్ధిదారుల జాబితాను రద్దు చేసి ఇండ్ల పంపిణీ నిలిపి వేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఏదుల రాయమల్లు, గుండం రమణ, మేసినేని ప్రణయ్,పెద్ది భార్గవ్, సిద్దని రాజేష్, పల్లె పృథ్వీరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# బిల్లులను వెంటనే ఇవ్వాలి ఉప ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని నెరవేర్చాలి

**- జిల్లా లైవ్ అధ్యక్షుడు మహేందర్ జాదవ్**

**నేరడిగొండ. డిసెంబర్ 7 సూర్య మేజర్ న్యూస్**

గత సంవత్సరంలో చేసిన అభివృద్ధి పనులకు ఇప్పటివరకు నిధులు విడుదల కాక నానా అవస్థలు పడుతున్న మాజీ సర్పంచులు,సన్నకారు కాంట్రాక్టర్లు వడ్డీలు చెల్లించలేక అగమ్య



గోచారమైన పరిస్థితులలో జీవనాన్ని నెట్టుకోస్తున్నారని గిరిజన లంబాడిల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు మహేందర్ జాదవ్, అన్నారు. గత నెలలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క 10 లక్షల లోపు ఉన్న పెండింగ్ బిల్లులన్నీ ఇస్తానన్న హామీని త్వరలో నెరవేర్చాలని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. చేసిన అప్పులకు నిధులు విడుదలయితే వారి జీవన పరిస్థితులు మెరుగవుతాయని ఇప్పటికైనా ప్రభుత్వం ఆలోచించి ఇచ్చిన హామీని నెరవేర్చాలని గత రెండు సంవత్సరల పెండింగ్లో ఉన్న బిల్లులన్నిటిని మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. మంజూరు చేయని యెడల చావే శరణ్యమని సర్పంచులు కాంట్రాక్టర్లు ఆవేదన వెలుబుచ్చుతున్నారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో లైవ్ జిల్లా ఇంచార్జ్ పాండు లైవ్ మండల బాధ్యులు భీమ్రావు, దేవీలాల్, పవన్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**ఎమ్మార్పీఎస్ మండల**

# నూతన కమిటీ ఎన్నిక

**నేరడిగొండ, సూర్య మేజర్ న్యూస్:**

మండలంలో ఎమ్మార్పీఎస్ నూతన కమిటీని మంగళవారం రోజున ఎన్నుకున్నారు.ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు మంగళవారం రోజున మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు మండల ఇంచార్జి గజ్జల శంకర్ మాదిగ అధ్యక్షతన మండల కమిటీ ఎన్నిక పరిశీలకులుగా రాష్ట్ర సీనియర్ నాయకులు కూడాల స్వామి కాంబ్లే బాలాజీ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఆరెల్లి మల్లేష్ మాదిగల ఆధ్వర్యంలో నూతన మండల కమిటీని సమావేశంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులుగా గజ్జల అశోక్ మాదిగ ఉపాధ్యక్షులు చుంచు రవి మాదిగ ప్రధాన కార్యదర్శి బిక్కి రాకేష్ మాదిగ అధికార ప్రతినిధి గజ్జల సంతోష్ మాదిగ కార్యదర్శి ఓడ్డేపల్లి సురేష్ మాదిగ సంయుక్త కార్యదర్శి చిర్ర గంగాధర్ మాదిగ ప్రచార కార్యదర్శి జూల ఆడేళ్లు మాదిగ కార్యవర్గ సభ్యులు జొన్నల అశోక్ అంకుష్ బిక్కి ఆడేల్లు నలిగంటి ప్రశాంత్ పొలె జ్ఞానేశ్వర్ బాయ మహేష్ ఒరగంటి ప్రవీణ్ వాగ్మారే దీపక్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు గోటిముక్కులే మధుకర్ మాదిగ గజ్జల అశోక్ మాదిగ గోనె అడల్లు మాదిగ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రాజేశ్వర్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.



# చైనా మాంజాతో గాలిపటాలు ఎగిరివేయడం నిషేధం

## - బి ప్రవీణ్ నాయక్ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్

**కాసిపేట,జనవరి 7, సూర్య మేజర్ న్యూస్**

కాసిపేట మండలంలోని తెలంగాణ మోడల్ స్కూల్, జెడ్పిహెచ్ఎస్ ముత్యంపల్లి పాఠశాలలో చైనా మాంజలతో గాలిపటాలు ఎగరేయడం వలన కలిగే నష్టాల గురించి ముత్యంపల్లి డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ ప్రవీణ్ నాయక్ విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు గాలిపటాలు ఎగరవేయు సమయంలో కాటన్ దారం ను వాడాలని చైనా మాంజాలను వాడకూడదని, ఈ మాంజా ప్లాస్టిక్ పదార్థంతో చేయబడిన దారం అవడం వలన గట్టిగా పదునుగా ఉంటూ, ఆ దారానికి గాజుపొడి పూయడం వలన పిల్లలు, మనుషులు, పక్షులు అడవి జంతువులను కోసుకుపోవడం వలన ప్రాణాలను కోల్పోవాల్సి వస్తుందని, కేంద్ర పర్యావరణ చట్టం 2016 ఉత్తర్వుల ప్రకారం చైనా మాంజాను నిషేధించడం జరిగిందని చైనా మాంజాను రవాణా చేసిన, నిల్వ ఉంచిన, గాలిపటాలు ఎగురవేసిన, మనుషులకు, పక్షులకు ప్రమాదం జరిగిన మూడు సంవత్సరాల నుండి ఏడు సంవత్సరాల జైలు శిక్షతోపాటు రూపాయలు 10 వేల నుండి లక్ష వరకు జరిమానా విధించవచ్చని తెలిపారు. అదేవిధంగా గాలిపటాలను పిల్లలు ప్లాస్టిక్ పేపర్తో కాకుండా న్యూస్ పేపర్,కలర్ పేపర్ లాంటి వాటితో తయారు చేసుకొని ఎగిరేయడం వలన నైపుణ్యంతో పాటు ప్లాస్టిక్ ని అడ్డుకున్న వారు అవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఫ్బిఓ శ్రీధర్, ఆయా పాఠశాల ఉపాధ్యాయులు నాగ మల్లయ్య, పుష్పలత, శాంకరి, జ్యోతి, తిరుపతి, చంద్రశేఖర్ రెడ్డి,మాధవి,లత,కృష్ణ,గోపాల్, విద్యార్థులు పాల్గొన్నారు.



# సమాజ సేవకునికి అరుదైన గౌరవం

**చింతలమానెపల్లి,సూర్య మేజర్ న్యూస్**

మండలం డబ్బా గ్రామ పరిధిలోని బారెగుడ గ్రామానికి చెందిన గుర్లె శ్రీనివాస్, శ్రీ శివరామ సాయి యూత్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో చేసిన సేవా కార్యక్రమాలకు గుర్తింపు పొంది, 2025 సంవత్సరానికి గాను మహాత్మా జ్యోతిబా పూలే నేషనల్ అవార్డు అందుకున్నారు. 2025 జనవరి 5 ఆదివారం సాయంత్రం హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన సాహిత్య అకాడమీ 7వ తెలంగాణ రాష్ట్ర కాన్ఫరెన్స్ లో బహుజన సాహిత్య అకాడమీ (బిఎస్ఏ) జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ మరియు మేజిస్ట్రేట్ జస్టిస్ ఈశ్వరయ్యలు గుర్లె శ్రీనివాస్ ను శాలువాతో సన్మానించి, మహాత్మా జ్యోతిబా పూలే జాతీయ అవార్డును అందించారు. ఈ సందర్భంగా జాతీయ అధ్యక్షుడు నల్లా రాధాకృష్ణ మాట్లాడుతూ శ్రీ శివరామసాయి యూత్ వెల్ఫేర్ సొసైటి వ్యవస్థాపక అధ్యక్షుడు చేస్తున్న సేవలను అభివర్ణించారు. మారుమూల ప్రాంతాల్లో మంచి



కార్యక్రమాలు నిర్వహిస్తు ఇంకా మంచి సేవలను అందించాలని ఆకాంక్షించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల సాహిత్యాన్ని యువతను ముందుకు తీసుకుపోవడం కోసం బహుజన సాహిత్య అకాడమీ వారు ప్రజా ఉద్యమకారులకు , సంఘ సేవకులకు, కవులకు, రచయితలకు, స్వచ్ఛంద సంస్థలకు ఈ అవార్డులను అందజేస్తున్నట్లు తెలిపారు. తెలంగాణలోని అన్ని జిల్లాల నుండి సుమారు 300 మంది డెలిగేట్స్ ఈ కాన్ఫరెన్స్ కి హాజరు అయినారని తెలియజేశారు. ఈ సందర్భంగా మహాత్మా జ్యోతిబా పూలే నేషనల్ అవార్డు గ్రహీత గుర్లె శ్రీనివాస్ మాట్లాడుతూ తనకు ఇంత గొప్ప అవార్డు రావడానికి సహకరించిన యూత్ సభ్యులకు, అధికారులకు ముఖ్యంగా మాలి కులస్థులకు పేరుపేరునా ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తాను చేస్తున్న సేవా కార్యక్రమాలను గుర్తించి, సహాయ సహకారాలు అందిస్తే కుమురం భీం జిల్లా వ్యాప్తంగా మరిన్ని మంచి కార్యక్రమాలు చేపడతామని ఆయన అన్నారు. అవార్డు అందజేసిన వారితో పాటుగా మేజిస్ట్రేట్ జస్టిస్ ఈశ్వరయ్య, బిఎస్ ఏ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు గౌతం, వివిధ రాష్ట్రాల రాష్ట్ర అధ్యక్షులు, కార్యదర్శులు, నాయకులు, స్వచ్ఛంద సంస్థల అధ్యక్షులు ఎస్ ఆర్ ఎస్ యూత్ ప్రధాన కార్యదర్శి తుమోజు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల సర్వే

**ఇచ్చోడ, జనవరి 07,సూర్య మేజర్ న్యూస్**

ఇందిరమ్మ ఇండ్ల సర్వేకు ప్రజలందరూ సహకరించాలి ఎంపీడీవో కొండ లక్ష్మణ్ అన్నారు.మండల కేంద్రంలోని గేర్జామ్‌లో మంగళవారం రోజు ఇందిరమ్మ ఇండ్ల సర్వేను మొబైల్ యాప్ ద్వారా ఆయన చేపట్టారు.లభయ దారులు ఉదయం పూట ఇంటి పట్టున



ఉండి సర్వే ను విజయవంతం చేయాలని సర్వే కమిటీ సభ్యులకు వివరాలు తెలియజేయాలని సూచించారు.

## వృద్ధులకు దుప్పట్లను పంపిణీ చేసిన అటవీశాఖ అధికారులు

**బెజ్జూర్,జనవరి 7,సూర్య మెజర్ న్యూస్:**

బెజ్జూర్ మండలంలోని సిద్ధాపూర్ గ్రామంలో మంగళవారం అటవీ శాఖ అధికారులు వృద్ధులకు దుప్పట్లను పంపిణీ చేశారు.చలి తీవ్రత అధికంగా ఉన్నందున ఎఫ్ఆర్ఓ ముసవీర్ ఆదేశాల మేరకు వృద్ధులకు దుప్పటను పంపిణీ చేసినట్లు ఎఫ్ఎస్ఓ మల్లికార్జున్ తెలిపారు.ఈ సందర్భంగా వన్య ప్రాణులు,అటవీ సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతని వారన్నారు.అడవుల వల్లనే మానవ మనుగడ సాధ్యం అవుతుందని తెలిపారు.అడవిలో నిప్పు అంటించకూడదని సూచించారు.వన్యప్రాణుల వేట కోసం ఉచ్చులు బిగించడం,విద్యు త్



వైర్లను పెట్టడం నేరమని ఇలాంటి చట్ట వ్యతిరేక పనులు చేసినట్లయితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.వన్యప్రాణుల వల్ల ప్రజలకు నష్టం జరిగినట్లయితే వెంటనే తమకు తెలియజేయాలని వారు సూచించారు.ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు ఎఫ్బీఓలు వెంకటేశ్, మురళీ,గోపాల్,సిబ్బంది పాల్గొన్నారు.

## చైనా మాంజా విక్రయిస్తే చర్యలు తప్పవు

**బెజ్జూర్,జనవరి 7,సూర్య మేజర్ న్యూస్:**

బెజ్జూర్లోని పతంగుల విక్రయ దుకాణాలను మంగళవారం అటవీ శాఖ అధికారులు తనిఖీ చేశారు.ఎఫ్ఆర్ఓ ముసవీర్ ఆదేశాల మేరకు తనిఖీలు నిర్వహించామని,చైనా మాంజాను అమ్మకూడదని ఎఫ్బిఓ వెంకటేష్ సూచించారు.వాటి వల్ల ప్రమాదాలు



జరుగుతున్నాయని,నిబంధనలు అతిక్రమించి మాంజా అమ్మితే చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు ఎఫ్బిఓ లు గోపాల్,మురళి,వెంకటేశ్,అనీల్,సిబ్బంది ఉన్నారు.

## మంచిర్యాల ప్రీమియర్ లీగ్(ఎం పి ఎల్) టీ - షర్ట్ ఆవిష్కరించిన అంజనీ పుత్ర యాజమాన్యం

**మంచిర్యాల టౌన్,సూర్య మేజర్ న్యూస్**

మంచిర్యాల జిల్లా కేంద్రం లో ఐపీల్ తరహాలో గత సంవత్సరం నుండి మంచిర్యాల ప్రీమియర్ లీగ్ నిర్వహిస్తున్న గురూస్ క్రికెట్ అకాడమీ వారు ఎం పి ఎల్ సీజన్ - 2 జనవరి 8 నుండి శివాజి గ్రౌండ్ లో



ప్రారంభం అవుతున్న సందర్భంగా క్రీడాకారులకు చెందిన టీ షర్ట్ ను లాంచ్ చేశారు.ఈ సందర్భంగా అంజనీపుత్ర ఛైర్మెన్ గుర్రాల శ్రీధర్,ఎం.డి పిల్లి రవి మాట్లాడుతూ క్రీడాకారులను ప్రోత్సహిస్తున్న గురూస్ క్రికెట్ అకాడమీ వారిని అభినందిస్తూ, జనవరి 8 నుండి 16 వరకు జరిగే ఈ ఎం పి ఎల్ సీజన్ 2 ను విజయవంతం చేయాలని కోరారు.

## టీ ఎన్ జి వో ఉద్యోగుల పరస్పర సహాయక సహకార గృహ నిర్మాణ సంఘం మంచిర్యాల జిల్లా ఎన్నికల షెడ్యూల్ విడుదల.

**మంచిర్యాల టౌన్, జనవరి 7,సూర్య మేజర్ న్యూస్ :**

మంచిర్యాల జిల్లా తెలంగాణ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల పరస్పర సహాయక సహకార గృహ నిర్మాణ సంఘం మంచిర్యాల జిల్లా ఎన్నికల షెడ్యూల్ ప్రకారం మంగళవారం 7 -1 -2025 ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ జరిగింది.దీనిలో భాగంగా 9 పోస్టులకు గాను 12 మంది అభ్యర్థులు వారి యొక్క నామినేషన్ను సమర్పించారు.దీనిలో గడియారం శ్రీహరి, హబీబ్ హుస్సేన్ ఆధ్వర్యంలో ప్యానెల్గా 9 మంది నామినేషన్లను వ్యక్తిగతంగా సమర్పించి పోటీలో ఉన్నారు,ముగ్గురు వ్యక్తులు విడివిడిగా నామినేషన్లను సమర్పించి పోటీలో ఉన్నారు. మొత్తం తొమ్మిది పోస్టులకు 12 మంది పోటీలో ఉన్నట్లు ఎన్నికల అధికారి ఎం శ్యాంసుందర్ రెడ్డి తెలియజేసారు.




## మద్యం సేవించి వాహనాలు నడపకండి- జైనూర్ సిఐ రమేష్

**జైనూర్ జనవరి 7 మేజర్ సూర్య న్యూస్**

మద్యం సేవించి వాహనాలు నడపకండి అని జైనూర్ సిఐ రమేష్, ఎస్సై సాగర్ అన్నారు. మంగళవారం జైనూర్ వ్యవసాయ మార్కెట్ కార్యాలయం వద్ద జైనూర్ ఎస్సై తో కలిసి ఆటో చోదకులకు అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపకండి మద్యం మత్తులో ఏదైనా రోడ్డు ప్రమాదం జరిగితే తమ కుటుంబసభ్యుల పరిస్థితి ఏమిటనే విషయాన్ని గుర్తు చేసుకోవాలని కోరారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడితే కోర్టులో హాజరు పరుస్తామని హెచ్చరించారు.ప్రతి ఒక్కరు డ్రైవింగ్ లైసెన్స్ ,



ఆర్సీ, ఇన్సూరెన్స్, కలిగి ఉండలన్నారు. మైనర్లను వాహనాలు ఇవ్వరాదు మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే కేసులు నమోదు చేస్తామన్నారు, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా పెట్టుకోవాలన్నారు. కారు నడిపేవారు సీట్ బెల్ట్ పెట్టుకోవాలని సూచించారు. నిబంధనలు అతిక్రమించిన వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. వారితో పీసీ లు సిద్దార్థ్, గౌతమ్, వెంకటేష్లు ఉన్నారు.

## ఉపకార వేతనాల కొరకు దరఖాస్తుల స్వీకరణ - జిల్లా అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ లేబర్ ఎం.సురేందర్కుమార్

**మంచిర్యాల,సూర్య మేజర్ న్యూస్ :**

తెలంగాణ కార్మిక సంక్షేమ మండలి క్రింద అమలవుతున్న సంక్షేమ పథకాలలో భాగంగా దుకాణములు, వాణిజ్య సంస్థలు, కర్మాగారములు, మోటారు రవాణా సంస్థలు, సహకార సంస్థలు, ధార్మిక, ఇతర ట్రస్టులలో పని చేస్తున్న కార్మికుల పిల్లలు, కార్మికులకు 2023-24 విద్యా సంవత్సరంలో ఉత్తీర్ణులైన వారి నుండి ఉపకార వేతనాల కొరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ లేబర్ ఎం.సురేందర్కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 10వ తరగతి, ఐ.టి.ఐ. అభ్యర్థులకు 1000 రూపాయలు, పాలిటెక్నిక్ అభ్యర్థులకు 1 వేయి 500 రూపాయలు, ఇంజనీరింగ్, మెడిసిన్,లా, బి.ఎస్.సి. (అగ్రికల్చర్ / నర్సింగ్ / వెటర్నరీ / హార్టికల్చర్), బి.సి.ఎ., ఎం.సి.ఎ., బి. ఫార్మసీ, ఎం. ఫార్మసీ, బి.బి.ఎ., ఎం.బి.ఎ., డిప్లొమా ఇన్ మెడికల్ లేబొరేటరీ టెక్నీషియన్, పి.జి. డిప్లొమా ఇన్ మెడికల్ లేబొరేటరీ టెక్నీషియన్ అభ్యర్థులకు 2 వేల రూపాయలు ఉపకార వేతనం అందించడం జరుగుతుందని తెలిపారు.అభ్యర్థుల మార్కుల శాతం ఆధారంగా ఎంపిక చేయడం జరుగుతుందని, ఎంపికైన లబ్ధిదారుల ఖాతాలలో మేడే నాటికి ఉపకార వేతనాలు జమ చేయడం జరుగుతుందని తెలిపారు. అర్హత గల అభ్యర్థులు ఫిబ్రవరి 15వ తేదీ లోగా కార్మిక శాఖ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# తగ్గేదేలే అంటున్న బెల్ట్ షాపులు

**మండలంలో బెల్ట్ షాపుల దందా 'మూడు బాటిళ్లు.. ఆరు కాసులు'గా తయారైంది. అబ్కారిశాఖ అధికారుల అండదండలతో రెచ్చిపోతున్న మద్యం మాఫియా గల్లిగల్లికో బెల్ట్ షాపు ఏర్పాటు చేస్తోంది.**



**లక్షెట్టిపేట, సూర్య మేజర్ న్యూస్ :** తాగేందుకు బుక్కెడు నీరు లేని పల్లెలు ఉన్నాయి. కానీ మందు దొరకని పల్లెలు మాత్రం ఒక్కటి లేదు. పల్లెల్లో బెల్ట్ షాపుల దందా జోరుగా సాగుతోంది. పల్లెలు, మారుమూల గ్రామాలు మత్తులో జోగుతున్నాయి. గ్రామాలు, తండాల్లో పుట్టగొడుగుల బెల్ట్ దుకాణాలు వెలుస్తున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా బెల్టు షాపులు ఏర్పాటు చేసి అధిక ధరలకు విక్రయిస్తున్నారు. అనేక మంది బెల్ట్ షాపుల్లో మద్యం కొనుగోలు చేసి జేబులు గుల్ల చేసుకుంటున్నారు. అప్పులు చేసి తాగడంతో కుటుంబాలు వీధి పాలవుతున్నాయి. లక్షెట్టిపేట మండల కేంద్రంతో సహ గ్రామాల్లో బహిరంగంగానే బెల్ట్ షాపులు నడుస్తున్నాయి. అనుమతి పొందిన వైన్ షాపుల నుంచే వందల సంఖ్యలో మద్యం బాటిల్లు బెల్టు దుకాణాలకు తరలిస్తున్నట్లు నిఘావర్గాలు పేర్కొంటున్నాయి. సంబంధిత ఎక్సైజ్ శాఖ అనుసంధానంలో, బెల్టు దుకాణాల నిర్వహణకు ప్రోత్సాహం ఉందని విమర్శలు వెలువెత్తుతున్నాయి. గ్రామాలు, తండాల్లో బెల్ట్ షాపులు కొనసాగుతూ ప్రజలు మత్తులో చిత్తవుతున్నా.. నిరోధించాల్సిన సంబంధిత శాఖ అధికారులు చోద్యం చూస్తున్నారు. ఓవైపు గుడుంబా మానేసిన వారికి ప్రభుత్వం స్వయం ఉపాధి మార్గాలతో జీవన ఉపాధి కల్పిస్తుంటే మరోవైపు బెల్ట్ షాపులు పల్లె ప్రజలను మత్తులో ముంచెత్తుతున్నాయి. కానీ అబ్కారీ శాఖ అధికారులు మాత్రం కన్నెత్తి కూడా చూడటం లేదు..

## వైన్ షాపులకు అనుబంధంగా..

మద్యం విక్రయాలకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తుండటంతో వైన్ షాపుల నిర్వాహకులు ఇష్టారీతిగా వ్యవహరిస్తున్నారు. ఒక్కో వైన్ షాపు పరిధిలో కనీసం 30 చొప్పున బెల్టు షాపులు అనుబంధంగా పని చేస్తున్నాయి. తమ టార్గెట్లు చేరుకొనేందుకు బెల్టు షాపులను ఏర్పాటు చేయిస్తూ, అక్రమంగా మద్యం అమ్మకాలు సాగించేలా వైన్‌షాపుల నిర్వాహకులే ప్రోత్సహిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. వైన్‌షాపుల నుంచి ఎమ్మార్పీ ధరలకు కొనుగోలు చేస్తున్న బెల్టు షాపుల నిర్వాహకులు ఒక్కో క్వార్టర్ బాటిల్‌పై రూ.20 అదనంగా వసూలు చేస్తూ అమ్మకాలు సాగిస్తున్నారు. పల్లెలు, పట్టణాలు అనే తేడా లేకుండా ఎక్కడ చూసినా బెల్టు షాపులు దర్శనమిస్తున్నాయి.

## అక్రమంగా సిట్టింగ్‌లు ఏర్పాటు...







బెల్టు షాపుల్లో సిట్టింగ్ ఏర్పాట్లు చేస్తున్నా పట్టించుకొనేవారు లేరు. ఆహార పదార్థాలు తయారు చేస్తూ మందుబాబులకు అందజేస్తున్నారు. బెల్టు షాపుల మధ్య పోటీ పెరగడంతో కస్టమర్లను ఆకర్శించేందుకు ఇళ్లలోనే ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. బార్ అండ్ రెస్టారెంట్ల మాదిరిగా బెల్టు షాపుల్లో చికెన్, మటన్, గుడ్లు, ఆమ్లేట్, తదితర ఆహార పదార్థాలను వండి అందజేస్తున్నారు.

## పేరుకే కిరాణం.. కానీ అమ్మేది మద్యమే !

అనేకమంది పేరుకే కిరణా దుకాణాలు నిర్వహిస్తూ లోపల మాత్రం మద్యం వ్యాపారం చేస్తున్నారు. సొంత ఇళ్లలో పెద్ద ఫ్రిజ్‌లో పెట్టుకొని మరి విక్రయిస్తున్నారు. వైన్ షాప్ ల యజమానులు ఆటోల ద్వారా మద్యాన్ని ఊరూరా సరఫరా చేస్తున్నారు. తమకు కేటాయించిన గ్రామాలకు నిత్యం ఆటోలు అలాగే బైకుల ద్వారా పేరు మోసిన బ్రాండ్లను పంపించి సొమ్ము చేసుకుంటున్నారు.

## పచ్చని సంసారాల్లో చిచ్చు..

మద్యం పచ్చని సంసారాల్లో చిచ్చు పెడుతోంది. ఊరూరా బెల్ట్ షాపులు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. దీంతో పొద్దంతా పనిచేసి సంపాదించిన సొమ్మును మద్యానికి విచ్చేస్తూ కుటుంబాలను వీధిన పడేస్తున్నారు. గ్రామాల్లో బెల్ట్ షాపుల నిర్వహిస్తుండడంతో యువత పెడదారి పడుతున్నారు.

## గుప్పుమంటున్న గుడుంబా...

గుడుంబా రహిత ప్రాంతంగా గతంలో అబ్కారీశాఖ ప్రకటించింది. అయితే గుడుంబా తయారీ, విక్రయాలు మండలంలో కనుమరుగు కాలేదు. గుట్టు చప్పుడు కాకుండా విక్రయానికి తరలిస్తున్న గుడుంబాను స్వాధీనం చేసుకున్న సందర్భాలు ఉన్నాయి. అయినా అబ్కారీశాఖ అడపాదడపా దాడులు మినహా, పూర్తిస్థాయిలో అరికట్టే చర్యలు తీసుకోవడం లేదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఉన్నతాధికారులు చొరవ తీసుకొని బెల్ట్ షాపులను అరికట్టడంతోపాటు గుడుంబా తయారు చేయకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## బెల్టుషాపుల నుంచి డబ్బులు వసూళ్ళా..?

మండలంలోని గ్రామాల్లో కొనసాగుతున్న బెల్టుషాపుల యజమానుల దగ్గర నుంచి ఎక్సైజ్ అధికారులు, పోలీసులు డబ్బుల వసూలుకు పాల్పడుతున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. నిబంధనల ప్రకారం ఎక్కడ కూడా బెల్టుషాపును నిర్వహించకూడదు. అయితే ఎక్సైజ్ అధికారులు చూసీచూడనట్లుగా వ్యవహరిస్తున్నా, కిందిస్థాయి సిబ్బంది మాత్రం నెలనెలా మామూళ్లు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు వ్యక్తం అవుతుతున్నాయి. ఎక్సైజ్ అధికారులు కాకుండా గతంలో జిల్లాలో పోలీస్ శాఖ ప్రతి గ్రామంలో ఎన్ని బెల్టు షాపులు ఉన్నాయో గుర్తించింది. అయితే జిల్లాలోని కొన్ని మండలాల్లో పోలీసు అధికారులు కూడా నెలవారీగా మామూళ్ళు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు బహిరంగానే వ్యక్తం అవుతున్నాయి. ఇలా కొన్ని మండలాల్లో నెలకు లక్షకుపైగా బెల్టుషాపుల ద్వారా డబ్బులు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు వినివస్తున్నాయి... పోలీసులను అటుంచితే ఇటీవల పరిగి సర్కిల్ పరిధిలోని ఎక్సైజ్ అధికారులు భారీఎత్తున వసూలు చేస్తున్నారు. పరిగి ఎక్సైజ్ అధికారులు గ్రామాలను సందర్శించి, బెల్టు షాపుల నుంచి భారీగా డబ్బులు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి.

## స్వతంత్ర,గణతంత్ర, గాంధీ జయంతి సెలవు దినాల్లో జోరుగా విక్రయాలు..

స్వతంత్ర, గణతంత్ర, గాంధీ జయంతి తదితర సెలవు రోజుల్లో ముందు రోజే బెల్ట్ షాపుల నిర్వాహకులు ఆటోలలో లక్షల విలువ చేసే మద్యం స్టాక్ తీసుకుని వచ్చి సెలవు దినాల్లో ఎలాంటి భక్తి, భయం లేకుండా మద్యం విక్రయాలను సాగిస్తున్నారు. ఇదంతా సాగుతున్న సంబంధిత అధికారులు అధికారుల నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం పట్ల మండల ప్రజలు విస్మయం వ్యక్తం చేస్తున్నారు.

## నిద్రావస్థలో అబ్కారీశాఖ...

విచ్చలవిడిగా బెల్టు షాపుల్లో మద్యం విక్రయాలు కొనసాగుతున్నా అబ్కారీశాఖ అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారు. అడ్డూ అదుపు లేకుండా అక్రమంగా మద్యం విక్రయాలు జరుగుతున్నా పట్టించు కోవడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. అధికారుల నిర్లిప్తతతో మద్యం కల్తీ కూడా జరుగుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. ముఖ్యంగా బెల్టు షాపుల్లో మద్యం కల్తీ విపరీతంగా జరుగుతున్నట్లు ఆరోపణలున్నాయి. కల్తీ మద్యం కారణంగా ప్రజలు అనారోగ్యాల బారిన పడే ప్రమాదం ఉంది. అయినా అధికారులు పట్టించుకున్న పాపాన పోవడం లేదు. వైన్ షాపులు, బెల్టు షాపుల నుంచి మామూళ్లు అందుకుంటున్న అబ్కారీశాఖ అధికారులు మద్యం మత్తులో జోగుతున్నారనే బహిరంగ ప్రచారం జరుగుతోంది.మద్యం మత్తులో ఇళ్ల మధ్యలో గొడవలు పడుతూ అర్ధరాత్రి వరకు నానా రభస చేస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ప్రతి గ్రామంలో బెల్ట్ షాపుల ద్వారా మద్యం ఏరులై పారుతుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి నిర్వాహకుల పై కఠిన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# పిల్లల్ని బడికి పంపియండి

**- కొలాంర్ఝురిలో దుప్పట్ల పంపిణీ**

**- ఎస్సై విజయ్ కుమార్**

**కెరిమెరి, సూర్య మేజర్ న్యూస్**

తమ తమ పిల్లల్ని క్రమం తప్పకుండా బడికి పంపించాలని ఎస్సై గుంపుల విజయకుమార్ అన్నారు మండలంలోని కొలాంర్ఝురి



గ్రామంలో మంగళవారం 80 గిరిజనులకు దుప్పట్ల పంపిణీ చేశారు ఈ సందర్భంగా గ్రామస్తులతో ఆయన మాట్లాడారు మీ తాతలు సంపాదించిన వ్యవసాయ భూమి కుటుంబ జనాభా ఎక్కువ కావడంతో పిల్లలకు భూమి వాటాలు వేస్తే సరిపోదని పిల్లలను ఉన్నతమైన చదువులు చదివించి వారి భవిష్యత్తుని తీర్చిదిద్దు కోవాలన్నారు ప్రభుత్వం మీ పిల్లలకు అన్ని విధాలుగా సహకారం అందిస్తుందన్నారు గ్రామంలో పురుషులు అతిగా మద్యం సేవించి సంవత్సరం అంతా కష్టపడి పంట డబ్బులను కాపాడుకోవాలని డబ్బులు వృధా చేసుకోవద్దు అని సూచించారు మద్యం సేవించడం వల్ల కుటుంబ పై తీవ్ర చెడుప్రభావం చూపుతుందన్నారు చట్ట వ్యతిరేకమైన గుడుంబా గంజాయి సాగు చేయకూడదని గంజాయి పండిస్తే చట్ట రీత్య నేరమని కేసులు నమోదయి జైలుకు వెళ్లాల్సి ఉంటుందని సూచించారు గ్రామంలో ఎవరికి ఏ కష్టం వచ్చినా తమకు సమాచార అందించాలని అందుబాటులో ఉండి సహాయ సహకారాలు అందిస్తారని అన్నారు ఆయన వెంట సిబ్బంది ఉన్నారు.

**కిష్టాపూర్ ఉన్నత పాఠశాలకు**

# కొనసాగుతున్న అవార్డుల పరంపర

**జన్నారం, జనవరి 07, సూర్య మేజర్ న్యూస్ :**

జన్నారం మండలం కిష్టాపూర్ ఉన్నత పాఠశాల కు అవార్డుల



పరంపర కొనసాగుతూనే ఉంది. జిల్లా రాష్ట్రస్థాయిలో ప్రత్యేక బోధన అందించి ఉత్తమ ఫలితాలను అందించినందుకు గాను తెలంగాణ ప్రభుత్వం ఐబీస్ టీవీ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం హైదరాబాదులోని నోవాటెల్ హోటల్లో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర విద్యా పరిశోధన డైరెక్టర్ రాధారెడ్డి, పాఠశాల విద్యాశాఖ అదనపు డైరెక్టర్ వెంకట నరసమ్మ, ఐబీస్ టీవీ డైరెక్టర్ రాజగోపాల్, మల్లారెడ్డి విద్యాసంస్థల డైరెక్టర్ ప్రీతి రెడ్డి ల చేతుల మీదుగా ఎడ్యుకేషన్ ఎక్స్ లెంట్ అవార్డును పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుండ రాజన్న, ఉపాధ్యాయులు దాముఖ కమలాకర్, జాడి మురళి లు అందుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి యాదయ్య సూచనలను తూచా తప్పకుండా పాటించడం అవార్డుకు కారణమని ప్రధానోపాధ్యాయులు గుండ రాజన్న తెలిపారు.

## మోడల్ స్కూల్ లో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

**కాసిపేట, జనవరి 7,సూర్య మేజర్ న్యూస్**

కాసిపేట మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో 2025-26 విద్యా సంవత్సరానికి 6 నుండి 10 వ తరగతిలో ప్రవేశం కొరకు ఆన్లైన్ ద్వారా దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ అబ్దుల్ ఖలీల్ తెలిపారు. దరఖాస్తు చేయుటకు సమీప మీ సేవా లేదా అంతర్జాల కేంద్రంలో సంప్రదించి ఫిబ్రవరి 28వ తేదీలోగా telanganams.cgg.gov.in వెబ్ సైట్లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. 6వ తరగతిలో 100 సీట్లకు, 7 నుండి 10వ తరగతుల్లో ఖాళీ సీట్లకు ఏప్రిల్ 13వ తేదీన ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు.

# చిన్ననాటి స్నేహితుల ఔదార్యం

**ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్**

నిరుపేద కుటుంబానికి చెందిన ఒక స్నేహితుడు మృతి చెందితే అతని కుటుంబ సభ్యులను ఆదుకోవడానికి కొందరు స్నేహితులు కలిసి ఆర్థిక సహాయం అందజేసిన సంఘటన ఆసిఫాబాద్లో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే ఆసిఫాబాద్ పట్టణంలోని తారక రామనగర్ లో నివసిస్తున్న మల్లేష్(48) అనారోగ్యంతో గతేడాది నవంబర్ లో మృతి చెందాడు. అతనికి తల్లి, భార్య, కుమార్తె ఉన్నారు. అతడు పట్టణంలో ఒక వ్యాపారి వద్ద పనులు నిర్వర్తించేవాడు. డొక్కడితే గాని రోక్కాడని పరిస్థితుల్లో మల్లేష్ మృతి చెందడంతో అతని కుటుంబ సభ్యులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ఈ విషయం తెలుసుకున్న అతని చిన్ననాటి స్నేహితులు వారి కుటుంబ సభ్యులను ఆర్థికంగా ఆదుకునేందుకు అందరూ కలిసి జమ చేసిన రూ.15 వేల తో పాటు నెలకు సరిపడా కిరాణా సామాన్లు అందజేశారు. అదేవిధంగా అతని కుమార్తె చదువుల కోసం రూ. 44 వేల విలువగల బాండ్ను



స్నేహితుని కుమార్తె పైన తీశామని, దానిని త్వరలో అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అతడి స్నేహితులతో పాటు స్థానికులు ప్రదీప్, రవీందర్, శ్రీధర్, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

**బెల్లంపల్లి, జనవరి 7, సూర్య మేజర్ న్యూస్:**

జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు 2025లో బాగంగా తెలంగాణ రవాణా శాఖ అద్వర్యంలో మంచిర్యాల జిల్లా రవాణా శాఖ అధికారులు రహదారి భద్రతా నియమాలను పాటించాలని




తాండూర్ ఐబీలో వాహన వినియోగదారులకు,ఆటో డ్రైవర్ లకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం రహదారి భద్రత జీవనరక్ష పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా రోడ్లపై ప్రయాణం చేసేటప్పుడు అతివేగంగా వెళ్లకూడదని, తమ ప్రాణాలతో పాటు ఎదుటివారి ప్రాణాలకు హాని కలిగించరాదని అన్నారు.మత్తు పానీయాలు సేవించి వాహనాలు నడపకూడదని, వారి భార్య పిల్లలు వారికోసం వేచి చూస్తున్నారని ఈ విషయాన్ని గమనించాలని కోరారు. కార్యక్రమంలో పాల్గొన్న ఏఎంవీఐ ఖాసిం సాహెబ్,ఏఎంవీఐ సూర్యతేజ,హోమ్ గార్డు రమేష్ లు పాల్గోన్నారు.

# బీజేపీ నాయకుల సమావేశం

**కాసిపేట, జనవరి 7, సూర్య మేజర్ న్యూస్**



కాసిపేట మండలంలోని ముత్యంపల్లి గ్రామంలో కాసిపేట మండల అధ్యక్షులు సూరం సంపత్ కుమార్ అధ్యక్షతన బిజెపి ముఖ్య సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి సభ్యత నమోదు జిల్లా కన్వీనర్ ఎనగందుల కృష్ణమూర్తి,మండల ఎన్నికల అధికారి మోటపలుకుల గురువయ్య, మండల ఇంచార్జ్ కేశవరెడ్డి హాజరయ్యారు.అనంతరం జిల్లా సభ్యత్వ కన్వీనర్ కృష్ణమూర్తి మాట్లాడుతూ బూతు కమిటీల ద్వారా భారతీయ జనతా పార్టీని బలమైన పార్టీగా తీర్చిదిద్ది రాబోయే స్థానిక ఎన్నికల్లో బలమైన అభ్యర్థులను నిలబెట్టి బిజెపి సభ్యుని గెలిపించుకొని కాసిపేట మండలంలో కాషాయం జెండాను ఎగరేస్తామన్నారు. సభ్యత నమోదు బూత్ కమిటీల ద్వారా కార్యకర్తలని, నాయకుల ద్వారా ప్రజలకు చేరువై ప్రజా సమస్యలపై భారతీయ జనతా పార్టీ పోరాటం చేస్తుందన్నారు. స్థానిక సంస్థల పైన స్థానిక ఎన్నికల పైన పార్టీ క్యాడర్ దృష్టి పెట్టాలని పేర్కొన్నారు. ఇప్పటివరకు కాసిపేట మండలంలో సుమారు 2500 సభ్యత్వం, ప్రస్తుతం క్రియాశీలక సభ్యులు 28, పొందారనీ ,18 బూతులు పూర్తిస్థాయి కమిటీలు కావడం జరిగిందినీ తెలిపారు.బూత్ అధ్యక్షులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు దేవనూరు సంతోష్, మండల ప్రధాన కార్యదర్శి రెడ్డి బాలరాజ్, మండల ఉపాధ్యక్షులు పెద్దపల్లి శంకర్ , యువ మోర్చా మండల అధ్యక్షులు మేసం తిరుపతి, మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు వనిత,మండల నాయకులు దోమల రామచందర్, గుంపుల సదయ్య, రంజిత్ కుమార్, బూత్ అధ్యక్షులు సూత్రాల కార్తీక్, ఐలి సురేందర్ ,గొల్లపల్లి రాజేందర్, గణేష్, దగడు సాయి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాద వషాత్తు పత్తి గటాన్ పడి కూలి మృతి

**బోథ్,జనవరి 7,సూర్య మేజర్ న్యూస్**

బోథ్ మండల కేంద్రంలోని స్వప్న జిన్నింగ్‌లో ఓ కూలి పనిచేస్తుండగా ప్రమాదవశాత్తు ఆయనపై గటాన్ పడి మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. ఎస్ ఐ ఎల్ ప్రవీణ్ కుమార్ తెలిపిన




వివరాల ప్రకారం. ఆదిలాబాద్ పట్టణంలోని కుర్షిద్ నగర్ కాలనీకి చెందిన గాయక్వాడ్ సంతరామ్(54) అనే వ్యక్తి గత 2 నెలలు గా స్థానిక స్వప్న జిన్నింగ్ లో కూలీగా పనిచేస్తున్నాడు. మంగళవారం మధ్యాహ్నం 12 గంటల సమయంలో జిన్నింగ్ ఆవరణలో దీపక్ అనే మరో కూలితో కలిసి పత్తి గటాన్‌లు ఒక క్రమంలో పెడుతుండగా ప్రమాదవశాత్తు 1.7 క్వింటాల్లా బరువున్న గటాన్ సంతరామ్ పై పడింది. దింతో ఆయన ముఖం పై చాతి పై గటాన్ బలంగా పడటంతో ఆయనకు తీవ్ర రక్తస్రావం అయి స్పృహ కోల్పోయి పడిపోయాడు. వెంటనే అతన్ని స్థానిక ప్రభుత్వ సివిల్ అస్పత్రికి తరలించి చికిత్సలు చేయించారు. చికిత్స పొందుతూ ఆయన మృతి చెందాడు. మృతుడి భార్య గాయకవాడ్ నీలాబాయి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేస్ నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

# వన్యప్రాణులను వేటాడితే చర్యలు తప్పవు - ఎఫ్ఆర్ఓ అబ్దుల్ ముసవీర్

**బెజ్జూర్,జనవరి 7,సూర్య మేజర్ న్యూస్:**

బెజ్జూర్ మండలంలోని ఏటిగూడా గ్రామంలో మంగళవారం అక్రమంగా విద్యుత్ తీగలను అమర్చి వన్య ప్రాణులను వేటాడుతున్న ముగ్గురిని పట్టుకున్నట్లు ఎఫ్ఆర్ఓ ఎండి.అబ్దుల్ ముసవీర్ తెలిపారు.ఈ సందర్భంగా గ్రామానికి చెందిన మడే ప్రభాకర్,తుమ్మల మహేష్,జక్కం వినోద్ కుమార్ అనే ముగ్గురు వ్యక్తులు అక్రమంగా విద్యుత్ తీగలను అడవిలో అమర్చి వన్యప్రాణులను హతమార్చుతుండడంతో వారిని పట్టుకుని వారిపై వన్యప్రాణి సంరక్షణ చట్టం ప్రకారం కేసు నమోదు చేసి 14 రోజుల రిమాండ్ కు పంపినట్లు వారు తెలిపారు.వన్యప్రాణులను వేటాడితే చట్ట ప్రకారం చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.సహజ సంపదైన అడవిని,వన్యప్రాన్లను సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని చట్టానికి ఎవరు అతీతులు కాదని చట్టాన్ని ఉల్లంఘించే వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని అన్నారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ శ్రవణ్,బీట్ ఆఫీసర్లు వెంకటేశం,సత్యనారాయణ పాల్గొన్నారు.



## బైకుపై తరలిస్తున్న
# కలపను పట్టుకున్న అధికారులు

**జన్నారం, జనవరి 07, సూర్య మేజర్ న్యూస్ :**

ఇంధన్ పల్లి రేంజ్ రాయకుంట సమీపంలో సోమవారం రాత్రి తమ సిబ్బంది కళ్ళు కప్పి బైకుపై విలువైన టేకు దుంగను తరలిస్తుండగా పట్టుకోవడం జరిగిందని ఇంధన పల్లి రేంజ్ ఆఫీసర్



కారం శ్రీనివాస్ తెలిపారు. ఇస్లాంపూర్ కు చెందిన మచిని రాజు అనే వ్యక్తి, కామన్ పల్లికి చెందిన ఉపేందర్ మరో ముగ్గురు కలిసి గుట్టు చప్పుడు కాకుండా తరలిస్తున్నారని సమాచారం రావడంతో అన్ని దారులను దిబ్బంధం చేసి చాకచక్యంగా పట్టుకోవడం జరిగిందని తమ సిబ్బందిని చూసి వెనక వస్తున్న నలుగురు పారిపోగా కలపను రేంజ్ కు తరలించడం జరిగిందని శ్రీనివాస్ తెలిపారు. కామన్ పల్లి కి చెందిన ఉపేందర్ తో పాటు మరో ముగ్గురిపై కేసు నమోదు చేయడం జరిగిందని, స్వాధీనం చేసుకున్న కలప విలువ 29134 రూపాయలు ఉంటుందని రేంజ్ ఆఫీసర్ శ్రీనివాస్ తెలిపారు.

# భర్త మృతికి కారణమైన భార్యపై కేసు నమోదు

**బెజ్జూర్,జనవరి 7,సూర్య మేజర్ న్యూస్:**

బెజ్జూర్ మండలంలోని గబ్బాయి గ్రామంలో సోమవారం రాత్రి పురుగుల మందు సేవించి వ్యక్తి మృతి చెందిన ఘటన చోటు చేసుకుంది.గబ్బాయి గ్రామానికి చెందిన కోర్తే ప్రకాష్(32) అనే వ్యక్తి సోమవారం సాయంత్రం పురుగుల మందు తాగి ఇంటి వద్ద గల పెరటిలో అపస్మారక స్థితిలో పడి ఉన్నట్లు మడే విలాకర్ అనే వ్యక్తి తెలపడంతో 108 అంబులెన్స్ లో బెజ్జూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు.అనంతరం మెరుగైన చికిత్స కోసం కాగజ్నగర్ ఆసుపత్రికి తీసుకెళ్తున్న క్రమంలో మార్గం మధ్యలో మృతి చెందినట్లు కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ప్రవీణ్ తెలిపారు తెలిపారు.కాగా అందుగుల కూడా గ్రామానికి చెందిన ప్రకాష్,గబ్బాయి గ్రామానికి చెందిన లలితను 13 సంవత్సరాల క్రితం వివాహం చేసుకున్నాడు.వీరికి 9 సంవత్సరాల కూతురు కూడా ఉంది. భార్య ప్రవర్తన సరిగా లేకపోవడంతో మూడు సంవత్సరాల నుండి తన ప్రవర్తన మార్చుకోవాలని భార్యకు ఎన్నిసార్లు చెప్పిన పట్టించుకోకపోవడంతో మనస్థాపానికి గురై పురుగుల మందు తాగి మృతి చెందాడని తన సోదరుడి చావుకు కారణమైన భార్య లలితపై చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సిందిగా కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ప్రవీణ్ తెలిపారు.

# ప్రజలందరూ భక్తి మార్గంలో నడవాలి

**ఇచ్చోడ, జనవరి 07, సూర్య మేజర్ న్యూస్**

ఇక్కడ మండల కేంద్రంలోని పట్వారి గూడ లో నిర్వహించిన సంత్ విఠల్ మహారాజ్ పుణ్యతిదీ సందర్భంగా మంగళవారం హరి భక్త పారయాణ్ మహారాజ్ ఆధ్వర్యంలో భజనలు,కీర్తనలు చేశారు. ప్రతి ఒక్కరూ భక్తి మార్గంలో నడవాలని మద్యం , మత్తు పదార్థాలు సేవించరాదని అలాగే మాంసాహారాలకు దూరంగా ఉండాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. చూడడానికి కళ్ళున్నవిందుగా. కొనసాగిన భక్తి కీర్తన కార్యక్రమం.



### స్థానిక సంస్థల్లో నాయి బ్రాహ్మణులకు

# ప్రాధాన్యతనివ్వాలి

### - నాయి బ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షుడు వెంకన్న

**లక్షెట్టిపేట, సూర్య మేజర్ న్యూస్:**

స్థానిక సంస్థల్లో నాయి బ్రాహ్మణులకు ప్రాధాన్యతనివ్వాలని ఆ సంఘం మండల, పట్టణ అధ్యక్షులు చెరుకు వెంకన్న, నడిగొట్టు అంజన్నలు కోరారు.మంగళవారం పట్టణంలోని ప్రెస్ క్లబ్ భవన్ లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో సంఘం సభ్యులతో కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఎన్నో ఏళ్లుగా నాయి బ్రాహ్మణులకు అన్ని రంగాలలో అన్యాయం జరుగుతుందన్నారు.ముఖ్యంగా కుల వృత్తితో జీవించే వారు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రభుత్వం తమకు కొన్ని సీట్లు కేటాయించాలని, రాజకీయ ప్రాధాన్యత లేకపోవడంతో నాయి బ్రాహ్మణులు నిరాధారణకు




గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.గత ప్రభుత్వాలు తమను కేవలం ఓటు బ్యాంకుగానే పరిగణించడంతో సరైన సామాజిక న్యాయం జరుగలేదన్నారు.ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం నాయి బ్రాహ్మణులకు కార్పొరేషన్ ఏర్పాటు చేసి న్యాయం చేయాలన్నారు.రాష్ట్రంలో తమ సామాజిక వర్గం నుంచి కనీసం ఒక్క ఎమ్మెల్యే కూడా అసెంబ్లీలో లేకపోవడం ఎంతవరకు న్యాయమో అన్ని రాజకీయ పార్టీలు ఆలోచించాలన్నారు. అనంతరం సంఘం ప్రధాన కార్యదర్శి కళ్యాణం రవి మాట్లాడుతూ సమాజంలోని అన్ని వర్గాలకు సేవలందించే నాయి బ్రాహ్మణుల బ్రతుకులు మాత్రం మారడం లేదన్నారు. కుల వృత్తిలో భాగంగా అనారోగ్యానికి గురైన వారికి ప్రభుత్వం ప్రత్యేక హెల్త్ కార్డు లు జారీ చేసి ఆదుకోవాలన్నారు. దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో పని చేస్తున్న నాయి బ్రాహ్మణులకు శాశ్వత ప్రాతిపదికన ఉద్యోగాలు కల్పించాలని డిమాండ్ చేశారు.అంతేకాకుండా ప్రతి మండలంలో ఒక సామాజిక భవనాన్ని నిర్మించి ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఈ సమావేశంలో సంఘం గౌరవ అధ్యక్షులు బత్తుల నారాయణ, ముఖ్య సలహాదారులు శ్రీరాముల అంజన్న, నాయకులు గొల్లపెల్లి భాస్కర్, శ్రీరాముల గంగన్న, వెంకటేష్, రాచర్ల రామన్న, మెట్ పల్లి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

### ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో 'ఆంధ్ర ప్రభ' క్యాలెండరు ఆవిష్కరణ

**లక్షెట్టిపేట, సూర్య మేజర్ న్యూస్**

పట్టణంలోని ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం ప్రెస్ క్లబ్ భవన్ లో అధ్యక్షులు బోనగిరి కుమార్, ప్రధాన కార్యదర్శి వేణు గోపాల్ లు 'ఆంధ్ర ప్రభ' క్యాలెండరు -2025 ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు బోనగిరి కుమార్ మాట్లాడుతూ పాత్రికేయులు సామాజిక బాధ్యతతో విధులు నిర్వహిస్తారన్నారు. సమాజంలోని పలు ప్రజా సమస్యల పరిష్కారానికి పాత్రికేయులు కృషి చేస్తారన్నారు.పట్టణంలో ప్రజల సౌకర్యార్థం ప్రెస్ క్లబ్ భవన్ అందుబాటులో ఉంటుందని, ప్రజలు తమ న్యాయమైన సమస్యల పరిష్కారానికి ప్రెస్ మీట్ ద్వారా అధికారులు, ప్రజాప్రతినిధులకు మీడియా మాధ్యమాల ద్వారా చేరేలా చూస్తామన్నారు. భారత రాజ్యాంగం ప్రకారం, ఫోర్త్ ఎస్టేట్ అయినటువంటి మీడియా ఎంతో బాధ్యతగా స్వీయ నియంత్రణతో పని చేస్తుందన్నారు. పాత్రికేయులుగా బాధ్యతయుతంగా పని చేసి ప్రజల మన్నలను పొందాలని సహచర విలేకరులకు సూచించారు. ముఖ్యంగా ఆంధ్ర ప్రభ ఎన్నోఏళ్లుగా ప్రజల పక్షాన నిలిచి సమాజంలో ప్రత్యేకత సాధించిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి చెరుకు వేణుగోపాల్, కోశాధికారి దూడ సందీప్, ప్రచార



కార్యదర్శులు శశిధర్,జావేద్,పాత్రికేయులు లక్ష్మీ రాజం,మల్యాల సంతోష్,షాహిద్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

### బెల్లంపల్లి శాంతి ఖని, శ్రావణ్ పల్లి ఓపెన్ కాస్ట్‌లను

# ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలి

### - నూతన భూగర్భ గనులను ఏర్పాటు చేసి ఈ ప్రాంత నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలి

### - ఓపెన్ కాస్ట్ లకు వ్యతిరేకంగా జరుగు రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొనాలని పిలుపు

**బెల్లంపల్లి, జనవరి 7, సూర్య మేజర్ న్యూస్:**

ఓపెన్ కాస్ట్‌ల వలన ఉపాధి అవకాశాలు రాకపోగా కన్నతల్లి లాంటి ఉన్న ఊరును, కొద్దో గొప్ప ఉపాధినిచ్చే ప్రాంతాన్ని బొందల గడ్డలుగా మార్చే ఓపెన్ కాస్ట్ విధానాన్ని తీవ్రంగా వ్యతిరేకించాలని బెల్లంపల్లి ప్రజలకు,ఈ ప్రాంత వర్తక, వాణిజ్య, చిరుద్యోగులకు, రైతు సోదరులకు,అసంఘటిత కార్మిక వర్గానికి, విద్యార్థి లోకానికి,నిరుద్యోగులకు, తమ ఊర్లను వల్ల కార్డు చేస్తున్న ఓపెన్ కాస్ట్ మైనింగ్‌ను ప్రతిఘటించడానికి బలమైన ప్రజా ఉద్యమాన్ని



నిర్మించుటకై ఈనెల 12న ఎస్సీ కమ్యూనిటీ హాల్, బెల్లంపల్లి కాంటా చౌరస్తా (అంబేద్కర్ చౌరస్తా)లో జరుగు రౌండ్ టేబుల్ సమావేశానికి అందరూ హాజరై తమ అమూల్యమైన అభిప్రాయాలు, సూచనలు,అందించి ఈ ఓపెన్ కాస్ట్ వ్యతిరేక ఉద్యమంలో భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేస్తున్నాం అని టిఎన్టిఈసి రాష్ట్ర కార్యదర్శి మని రామ్ సింగ్ అన్నారు.ఈ కార్యక్రమంలో ఐఎఫ్టి యు రాష్ట్ర కార్యదర్శి ఎండి చాంద్ పాషా,ఐఎఫ్టియు రాష్ట్ర అధ్యక్షులు అంబాల మహేందర్, సింగరేణి గని కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### పోస్ట్ ఆఫీస్ ఆధ్వర్యంలో

# ప్రమాదభీమా అందజేత

**లక్షెట్టిపేట, సూర్య మేజర్ న్యూస్ :**

రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ బాధితుడికి పోస్టల్ ప్రమాద భీమా సొమ్మును పోస్టల్ శాఖ అధికారులు మంగళవారం అందజేశారు. మంచిర్యాల జిల్లా లక్షెట్టిపేట మండలం ముత్యంపేట గ్రామానికి చెందిన రత్నం అశోక్ అనే యువకుడు పోస్టల్ శాఖలో టాటా ఎ ఐ జి ప్రమాద బీమా పాలసీకి ధరఖాస్తు చేసుకున్నాడు. గత నవంబర్ 18వ తేదీన దొనబండ పెట్రోల్ బంకు సమీపంలో ప్రమాదవశాత్తు అశోక్ కి రోడ్డు ప్రమాదం జరిగి తీవ్రంగా గాయాలు కావడంతో ఆస్పత్రిలో చికిత్స పొంది పూర్తిగా కోలుకున్నాడు. అతనికి మంజూరైన లక్ష రూపాయల ప్రమాద బీమా చెక్కుపూర్తి పరిహారాన్ని గుల్లకోట పోస్టాఫీసు వద్ద పోస్టల్ అధికారులు ,సిబ్బంది బాధితుడికి అందజేశారు. ఈ సందర్భంగా మంచిర్యాల పోస్టాఫీసుకు చెందిన అసిస్టెంట్ సూపరింటెండెంట్ అధికారి రాథోడ్ రామారావు మాట్లాడుతూ.. రత్నం అశోక్ పోస్టాఫీసులో 520 రూపాయల ప్రమాద భీమ చేసుకున్నాడు. ప్రమాదవశాత్తు ముత్యంపేట గ్రామానికి చెందిన రత్నం అశోక్ అనే యువకుడు గత సంవత్సరం అక్టోబర్ నెలలో పోస్టల్ శాఖలో 520 రూపాయల ప్రమాద భీమా పాలసీ చేసుకోగా వారికి మంజూరు అయిన ప్రమాద భీమా లక్ష రూపాయలు చెక్కను రత్నం అశోక్ అందించడం జరిగిందన్నారు. అనంతరం ఐ పి పి బీ సీనియర్ మేనేజర్ వెంకట స్వామి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పోస్టల్ శాఖలో ప్రమాద బీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.



### క్రికెట్ టోర్నీ ప్రారంభం

**కాసిపేట, జనవరి 7, సూర్య మేజర్ న్యూస్**

కాసిపేట మండలంలోని ఉమ్మడి సోనాపూర్ గ్రామపంచాయతీ గట్రావుపల్లి క్రీడా ప్రాంగణంలో ఆదివాసీ మెగా క్రికెట్ టోర్నీ ప్రారంభించారు. టోర్నీ ప్రారంభానికి ముఖ్య అతిథిగా దేవాపూర్ ఎస్ఐ ఆంజనేయులు హాజరై,క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. అంతకు ముందు కొమురం భీమ్ చిత్రపటానికి



పూలమాల వేసి,కొబ్బరికాయలు కొట్టి టోర్నీని ప్రారంభించారు. టోర్నీకి మండలంలోని ఆదివాసులే కాకుండా,ఇతర మండలాల క్రీడాకారులు పాల్గొన్నారు. కార్యక్రమంలో పెందూర్ చందు, మడావి భరిక్ రావ్, సింగు,రాజు,భూమన్న,తనూజ,గణపతి తదితరులు పాల్గొన్నారు.

### నూతన గ్రామపంచాయతీ ఏర్పాటు చేయండి

**బోథ్, జనవరి 07,సూర్య మేజర్ న్యూస్**

బోథ్ మండలంలోని పార్డి-కే గ్రామపంచాయతీలోని గోల్లాపూర్, మామిడిగుడా, గొల్లాపూర్ తాండ గ్రామాలని నూతన గ్రామపంచాయతీగా ఏర్పాటు చేయాలని బోథ్ మండల అభివృద్ధి అధికారి కలిసి బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భోడ్డు గంగారెడ్డి, గ్రామాల ప్రజలు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు



గంగారెడ్డి మాట్లాడుతూ ప్రజల సౌలభ్యం కోసం, గ్రామాల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా 200 గ్రామ పంచాయతీలను ఏర్పాటు చేయబోతుందని, బోథ్ మండలంలోని మామిడిగూడా, గొల్లాపూర్, గొల్లపూర్ తాండాలను కలిపి ఒక గ్రామపంచాయతీగా, పరుపులపల్లె, టివిటిపల్లె గ్రామాలను ఒక గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయడానికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని మండల అభివృద్ధి అధికారిని కోరడం జరిగిందని తెలిపారు, దీనివల్ల నూతన సోనాల మండలంలో మరో రెండు గ్రామపంచాయతీలు పెరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల, మేస్త్రం లాలూ రామ్, తొడసం ముత్యం, మేస్రం దత్తు, గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

### వాహనదారులు తప్పకుండా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

**సోన్, జనవరి 7 సూర్య మేజర్ న్యూస్:**

వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను తప్పకుండా పాటించాలని సోన్ సిఐ నవీన్ కుమార్ అన్నారు. రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా సోన్ ఐబి వద్ద వాహనదారులకు మంగళవారం రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహన చోదకులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, సీటు బెల్టు తప్పకుండా పెట్టుకోవాలని సూచించారు. అలాగే వాహనాన్ని అతి వేగంగా నిర్లక్ష్యంగా నడప రాదని, ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను కూర్చోబెట్టరాదని, అలాగే ప్రతి వాహనదారుడు సంబంధిత పేపర్లను కలిగి ఉండాలన్నారు. అలాగే ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ తప్పనిసరిగా పాటించాలని వాహనదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై కె. గోపి, పోలీస్ సిబ్బంది, వాహన చోదకులు తదితరులు పాల్గొన్నారు.



# మాదకద్రవ్యాలను నిర్మూలిద్దాం

## -వ్యసనాలకు దూరంగా ఉందాం

**కుంటాల,జనవరి 07,సూర్య మేజర్ న్యూస్**

కుంటాల మండలం కల్లూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ నేషనల్ చైర్మన్ డాక్టర్ కొప్పుల విజయ్ కుమార్ ఆదేశానుసారం పాఠశాల విద్యార్థులకు మత్తు పదార్థాలపై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కుంటాల ఎస్ఐ భాస్కరాచారి పాల్గొని విద్యార్థులు క్రమశిక్షణతో చదవాలని,ఉన్నత లక్ష్యాన్ని ఏర్పరచుకొని దాని దిశలో ప్రయాణించాలని, వ్యసనాలకు దూరంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు. ఉత్తర తెలంగాణ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ సాప పండరి మాట్లాడుతూ యువత మత్తు పానీయాలకు బానిసలు అవుతున్నారని,తల్లిదండ్రుల ఆశలను అడియాశలు చేస్తున్నారని, సిగరెట్, గంజాయి, గుట్కా, తంబాకు, వైన్,కొకైన్, వైట్నర్ వంటి మత్తు పదార్థాలకు బానిసై తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని అన్నారు."ఆరోగ్యమే మహాభాగ్యమని"విద్యార్థులు లేనిపోని వ్యసనాలకు ఆసక్తి చూపి ఆత్మహత్యలకు కారకులవుతూ తల్లిదండ్రులకు కడుపుకోత మిగిలిస్తున్నరని కావున విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి ఉత్తమమైన జీవితాన్ని అనుభవించాలని,తల్లిదండ్రుల కలలను



సహకారం చేయాలని తెలియజేశారు.సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ నిర్మల్ జిల్లా వైస్ చైర్మన్ లక్ష్మణరావు పటేల్ మాట్లాడుతూ విద్యార్థులు తల్లిదండ్రుల మాటలు వింటూ శ్రద్ధగా చదువుకొని వారికి సమాజంలో మంచి పేరు తెచ్చిపెట్టే మంచి పిల్లలుగా పేరు తెచ్చుకోవాలని అన్నారు. ప్రజలలో అవగాహన రావాలని సదుద్దేశంతో విద్యార్థులచే గ్రామంలోని ప్రధాన కూడలిలలో భారీ ర్యాలీ తీయడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజేశ్వర్ మాట్లాడుతూ విద్యార్థులకు మాదకద్రవ్యాలపై అవగాహన కల్పిస్తున్న సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఉత్తర తెలంగాణ చైర్మన్ డాక్టర్ సాప పండరి, జిల్లా వైస్ చైర్మన్ లక్ష్మణరావు పటేల్ ను ఘనంగా అభినందించి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందము, విద్యార్థిని విద్యార్థులు, గ్రామస్తులు పలువురు పాల్గొన్నారు.

# విజిలెన్స్ అధికారుల దాడులు

**లక్షేటిపేట, సూర్య మేజర్ న్యూస్ :**

మున్సిపాలిటీలో విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు మంగళవారం పలు హోటల్స్, బేకరీలపై ఆకస్మిక దాడులు



నిర్వహించారు. మున్సిపాలిటీ పరిధిలోని ఆంధ్రబోర్ లో గల మూడు హోటల్స్ అలాగే పట్టణంలోని ఓ బేకరీ పై దాడులు చేయగా గృహ అవసరాలకు వినియోగించే ఎల్పిజి సిలిండర్లను నిబంధనకు విరుద్ధంగా వ్యాపారానికి వినియోగిస్తున్న 12 గ్యాస్ సిలిండర్లను పట్టుకొని సివిల్ సప్లై అధికారులకు అప్పగించినట్టు విజిలెన్స్ అధికారులు తెలిపారు.

### ఒక్కో సీసీ కెమెరా వంద మంది

# పోలీసులతో సమానం

## - మీ వాడలలో సిసి కెమెరాలు అమర్చుకోండి

## - సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి

**మందమర్రి, జనవరి 7, సూర్య మేజర్ న్యూస్.**

ఒక్కో సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని, నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు కీలకపాత్ర పోషిస్తాయని, ప్రతి ఒక్కరూ సిసీ కెమరాలు అమర్చుకోవాలని పట్టణ సీఐ కె శశిధర్ రెడ్డి



సూచించారు. పట్టణంలోని అంగడి బజార్ ప్రాంతంలో మంగళవారం తెల్లవారు జామున పట్టణ సీఐ ఆధ్వర్యంలో సర్కిల్ పరిధిలోని ఎస్సైలు, సిబ్బంది తో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమంలో భాగంగా, కాలనీ లో తనిఖీలు నిర్వహించి సరైన ధ్రువపత్రాలు లేని 34 ద్విచక్ర వాహనాలను సీజ్ చేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ నేరాల నిర్మూలనకై కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజల రక్షణ, భద్రత పోలీసుల బాధ్యత అని , కాలనీలో కొత్త వ్యక్తులు, నేరస్తులు, షెల్టర్ తీసుకుని ఉంటే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. యువత చెడు అలవాట్లకు ముఖ్యంగా గంజాయి, మద్యం, డ్రగ్స్ కు బానిసగా మారి జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. గంజాయి, మత్తు పదార్థాలు ఉండే అనుమానాస్పద ప్రదేశాలలో నార్కోటిక్ డాగ్ తో పరిశీలించారు. కాలనీలో ఎలాంటి సమస్యలున్నా తమ దృష్టికి తీసుకురావాలని, ఏమైనా సమస్యలుంటే 100 నంబర్ కి కాల్ చేయాలని సూచించారు. సైబర్ నేరాలు, మోసగాళ్ల ఫోన్ కాల్స్, మెసెజ్, వాట్సాప్ కాల్స్ లకు స్పందించవద్దని సూచించారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని, వాహనాలు నడిపేటప్పుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలని సూచించారు. కాలనీలలో స్వీయ రక్షణ కొరకు సీసీ కెమెరాలను అమర్చుకోవాలని దీనికి పోలీసుల సహకారం ఉంటుందని, భద్రతా పరమైన అంశాల లో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ పరిధిలోని ఎస్ఐలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

### పది లీటర్ల గుడుంబా పట్టివేత

కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాంలో భాగంగా తనిఖీలు నిర్వహిస్తుండగా అంగడి బజార్ కి చెందిన ఒక మహిళ ఇంటిలో ఐదు లీటర్ల ప్రభుత్వ నిషేధిత గుడుంబా గుర్తించామని గుడుంబాను స్వాదీనం చేసుకొని కేసు నమోదు చేశామని, అలాగే గూడెం కు చెందిన ఒక వ్యక్తి ప్రభుత్వ నిషేధిత గుడుంబా అమ్మేందుకు పట్టణానికి రాగా అతని వద్ద ఐదు లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశామని ఎస్సై రాజశేఖర్ తెలిపారు.

## జాతీయ అవార్డు గ్రహీత దాసరి శ్రావణ్ ను సన్మానించిన ఆది జాంబవ సంఘం

**మందమర్రి, జనవరి 7, సూర్య మేజర్ న్యూస్.**

సామాజిక సేవలకు గాను బహుజన సాహిత్య అకాడమీ సంస్థ వారిచే ఇటీవల అంబేద్కర్ జాతీయ పురస్కారం అందుకున్న పట్టణానికి చెందిన అవార్డు గ్రహీత దాసరి శ్రావణ్ కుమార్ ను పట్టణానికి చెందిన ఆది జాంబావా సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. మంగళవారం సింగరేణి పాఠశాల మైదానంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఆది జాంబవ సంఘం నాయకులు శ్రావణ్ కుమార్ ను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆది జాంబవ సంఘం అధ్యక్షుడు కంబాల రాజనర్సు మాట్లాడుతూ పట్టణంలో పోలీస్ ఉద్యోగాన్ని నిర్వర్తిస్తున్న దాసరి శ్రావణ్ కుమార్ చేస్తున్న సామాజిక సేవలను గుర్తించిన బహుజన సాహిత్య అకాడమీ శ్రావణ్ కు అంబేద్కర్ జాతీయస్థాయి అవార్డును అందుకోవడం ఆనందదాయకమని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ బీదునూరి శంకర్, జనరల్ సెక్రటరీ ఆవునూరి పోషం, ఆర్గనైజింగ్ సెక్రటరీ దాసరి రాజనర్సు, ఇరుగురాల వెంకటి, గాలిపెల్లి తిరుపతి ఏల్పుల వెంకటి, నరెడ్ల లక్ష్మణ్, సంఘీ రవి, రేగుంట రాజన్న, కల్వల సురేష్, అంతడ్పుల మధు, తొకల కుంబులు, బత్తుల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## సౌత్ జోన్ ఖేల్ ఇండియా బాలికల ఫుట్ బాల్ ఛాంపియన్ షిప్ కు సన్నాహాలు

**రామకృష్ణాపూర్, జనవరి 7, సూర్య మేజర్ న్యూస్.**

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఫుట్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సౌత్ జోన్ ఖేల్ ఇండియా ఫుట్ బాల్ ఛాంపియన్షిప్ (తెలంగాణ ఫుట్ బాల్ ఛాంపియన్ షిప్) పోటీలను ఈనెల 9వ తారీఖు గురువారం నుంచి 5 రోజులపాటు రామకృష్ణాపూర్ పట్టణంలోని స్థానిక ఠాగూర్ స్టేడియంలో సింగరేణి సంస్థ సహాయ సహకారాలతో నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఆర్గనైజింగ్ కమిటీ మెంబర్ పిన్నింటి రఘునాత్ రెడ్డి మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ఖేల్ ఇండియా బాలికల ఫుట్ బాల్ ఛాంపియన్ షిప్ లీక్ మ్యాచ్ లు నిర్వహించడం జరుగుతుందనీ, ఇందులో ప్రతిరోజు మూడు మ్యాచ్ లను నిర్వహిస్తూ పాయింట్ల ఆధారంగా ఫైనల్లో గెలిచిన విజేతలకు బహుమతులు ప్రధానం చేయడం జరుగుతుందని తెలిపారు. ఇందులో పాల్గొనే జట్లకు సకల సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఈ టోర్నమెంట్ విజయవంతం అవడానికి ప్రతి ఒక్కరూ సహాయ సహకారాలు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ గద్దె రాజు, ఆర్గనైజింగ్ కమిటీ మెంబర్స్ పిన్నింటి రఘునాథ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపతి రాజయ్య, గాండ్ల సమ్మయ్య, ఒడ్నాల శ్రీనివాస్, మహంకాళి శ్రీనివాస్, ఎండి అబ్దుల్ అజీజ్, నీలం శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



### జ్యోతిబా పూలే నేషనల్ అవార్డు

# గ్రహీతకు ఘన సన్మానం

**కౌటాల,సూర్య మేజర్ న్యూస్**

మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబా పూలే సంఘా భవనంలో జ్యోతిబా పూలే జాతీయ అవార్డు గ్రహీత గుర్లె శ్రీనివాస్ను మంగళవారం మాలి సంఘం నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించారు. చింతలమానేపల్లి మండలం డబ్బా బారెగూడ గ్రామానికి చెందిన గుర్లె శ్రీనివాస్ శ్రీ శివరామసాయి యూత్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో చేసిన సేవా కార్యక్రమాలకు గుర్తింపు పొంది, 2025 సంవత్సరానికి గాను ఈ నెల5న హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన బహుజనసాహిత్య అకాడమీ 7వ తెలంగాణ రాష్ట్ర కాన్ఫరెన్స్లో జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ , మేజిస్ట్రేట్ జస్టిస్ ఈశ్వరయ్యలు గుర్లె శ్రీనివాస్ ను శాలువాతో సన్మానించి, మహాత్మా జ్యోతిబా పూలే జాతీయ అవార్డును అందించారు. మారుమూల ప్రాంతాల్లో పుట్టి మంచి కార్యక్రమాలు నిర్వహిస్తు ఎందరికో ఆదర్శంగా నిలుస్తున్న గుర్లె శ్రీనివాస్ ఇంకా మంచి సేవలను అందించాలని మాలి సంఘ నాయకులు ప్రోత్సహిస్తూ శ్రీనివాస్ ను అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మహాత్మా జ్యోతిబా పూలే నేషనల్ అవార్డు గ్రహీత యూత్ అధ్యక్షుడు గుర్లె శ్రీనివాస్ మాట్లాడుతూ తనకు ఇంత గొప్ప అవార్డు రావడానికి సహకరించిన యూత్ సభ్యులకు, అధికారులకు ముఖ్యంగా మాలి సంఘం నాయకులకు మాలి కులస్థులకు పేరుపేరునా ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాలి సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అభ్యర్థి ఆదే వసంతరావు, మాలి సంఘ జిల్లా అధ్యక్ష అభ్యర్థి నికోడే గంగారం,మాలి సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి అభ్యర్థి ఆదే శ్రీనివాస్, మాజీ తాజా సర్పంచ్ వశక జ్యోతిరావు– నిహారిక , మాజీ తాజా సర్పంచ్ మోర్లె రమేష్, ఆదే బాపూరావు, మోర్లె రాము, నారాయణ, సెండే ముక్తేశ్వర్, మోర్లే పాండురంగ్, నీ కోడె సంతోష్, నాగోషే గణపతి,వేంకటి , తదితరులు పాల్గొన్నారు.

### సీఎం కప్ పోటీలలో సత్తా చాటిన

## మైనారిటీ పాఠశాల విద్యార్థులు

**భైంసా టౌన్,జనవరి 07,సూర్య మేజర్ న్యూస్**

సీఎం కప్ పోటీలలో భైంసా పట్టణంలోని తెలంగాణ మైనారిటీ బాలుర పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. జాతీయ స్థాయి ఫుట్ బాల్ పోటీలకు సయ్యద్ అబ్దుల్ రహమాన్,జాతీయ స్థాయి రేజీలింగ్ పోటీలకు యోగేష్ ఎంపికయ్యారు. విద్యార్థులు సీఎం కప్ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరచడం పట్ల పాఠశాల ప్రిన్సిపాల్ ఎం.ఎ జబ్బర్,వైస్ ప్రిన్సిపాల్ గంధం సాయినాథ్,పిఈటి సాగర్ కుమార్,నర్సింగ్ ఆఫీసర్ చాతరాజు దీప్తి హర్షం వ్యక్తం చేసి అభినందించారు.



సూర్య

బుధవారం 08 జనవరి 2024

## గాలి పటాలకు చైనా మాంజాను విక్రయిస్తే కఠిన చర్యలు

**సోన్, జనవరి 7 సూర్య మేజర్ న్యూస్:**

సంక్రాంతిని పురస్కరించుకొని గాలిపటాలు ఎగురవేయడానికి చైనా మాంజాను విక్రయిస్తే కఠిన చర్యలు ఉంటాయని సీఐ నవీన్ కుమార్ అన్నారు. మంగళవారం సోన్ మండలంలోని వివిధ కిరాణా షాపులను సిఐ నవీన్ కుమార్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కిరాణా షాపు యజమానులకు, ఎవ్వరు చైనా మాంజాను విక్రయించకూడదని సూచించారు. గాలిపటాలకు చైనాకు చెందిన మాంజా దారంను వాడకూడదని, వాటి వలన ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, ఒకవేళ అలాంటి వాటిని విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. సిఐ వెంట ఎస్సై గోపి, సిబ్బంది ఉన్నారు.

## వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఆరోగ్య సంరక్షణపై కళాజాత ద్వారా అవగాహన

**మందమర్రి, జనవరి 7, సూర్య మేజర్ న్యూస్.**

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో కళాకారుల ద్వారా కళాజాత నిర్వహించి ఆరోగ్య సంరక్షణపై, ప్రభుత్వ వైద్య సేవలపై పట్టణ ప్రజలకు అవగాహన కల్పించారు. మంగళవారం పట్టణంలోని మార్కెట్ ప్రాంతంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జాతీయ ఆరోగ్య మిషన్ డిఎంహెచ్ఓ డాక్టర్ హరీష్ రాజ్ పాల్గొని జెండా ఊపి కళాజాత అవగాహన కార్యక్రమాన్ని ప్రారంబించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు గిరిజన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గ్రామాలలో 40 అవగాహన కార్యక్రమాలు చేపట్టడానికి ప్రణాళిక సిద్ధం చేశామని తెలిపారు. ఈ మేరకు పట్టణంలోని మార్కెట్ లో ఆరోగ్య సంరక్షణపై కళాజాత కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఆయుష్మాన్ భవ ఆరోగ్య కేంద్రాలు డిజిటల్ మిషన్ 100% గర్భవతుల నమోదు 100% టీకాలు ఇప్పించడం జాతీయ క్షయ, కుష్టు నివారణ కార్యక్రమాలు, వ్యాధులను గుర్తించడం, మగవారికి వేసెక్టమి, మహిళలకు కుటుంబ నియంత్రణ పద్ధతులు పాటించడం, హెచ్ఐవి ఎయిడ్స్, వంటి అంశాలపై జాతీయ ఆరోగ్య మిషన్ ద్వారా కుటుంబ సంక్షేమ కార్యక్రమాలలో పాల్గొనే విధంగా ప్రజలకు అవగాహన కల్పించి, ప్రజలకు అందుతున్న వైద్య సేవలను తెలియజేయడానికి కళాకారుల ద్వారా ప్రజలకు అవగాహన కలిగించడం జరుగుతుందన్నారు. అంతే కాకుండా ప్రస్తుతం వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున తగు జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యంగా ప్రజలు మాస్కులు ధరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి రమేష్, జిల్లా మాస్ మీడియా అధికారి వెంకట సాయి, బుక్క వెంకటేశ్వర్, కళాకారులు రమేష్ బృందం, వైద్య సిబ్బంది, ఆరోగ్య ఆశా కార్యకర్తలు, పట్టణ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## హమాలీ ల సమ్మె కు మద్దతుగా జనసేన పార్టీ

**భైంసా టౌన్,జనవరి 07,సూర్య మేజర్ న్యూస్**

భైంసా పట్టణంలోని సివిల్ సప్లయ్ హమాలీలు గత 7 రోజులుగా తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె చేస్తున్నారు.ఈ సందర్భంగా జనసేన పార్టీ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు సుంకేట మహేష్ బాబు హాజరై మాట్లాడారు.హమాలీలకు కూలి రేట్లు పెంచాలని,గతంలో కమిషనర్ దగ్గర జరిగిన కూలి రెట్ల ఒప్పంద జిఓను వెంటనే విడుదల చేయాలని కోరారు.హమాలీల సమ్మె ద్వారా రాష్ట్రం లో బియ్యం పంపిణి నిలిచిపోయే పరిస్థితి వచ్చిందని పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి కూలి రెట్లను పెంచాలి కాని కాంగ్రెస్ ప్రభుత్వం అస్సలు పట్టించుకోవడం లేదని అన్నారు. సమస్య పరిష్కారం కాక పొతే భవిష్యత్ లో జరగబోయే పోరాటానికి జనసేన పూర్తి స్థాయిలో మద్దతూ తెలియచేస్తుందని దానికి భాద్యత ప్రభుత్వం వహించాల్సి వస్తుందని అన్నారు.ఈ కార్యక్రమం లో హమాలీ సంఘం అధ్యక్షులు ముత్యం, తెలుగుదేశం జిల్లా అధ్యక్షులు తెలి రాజు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుడు కొండూరు గంగాధర్ అంత్యక్రియలకు హాజరైనా డీసీసీ అధ్యక్షులు

**నిర్మల్ జనవరి 7, సూర్య మేజర్ న్యూస్**

కాంగ్రెస్ నాయకుడు కొండూరు గంగాధర్ అకస్మాత్తుగా మరణించాడు.విషయం తెలుసుకున్న డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు మంగళవారం ఉదయం నిర్మల్ రూరల్ మండలంలోని లంగడాపూర్ గ్రామంలో గంగాధర్ అంత్యక్రియలకు హాజరయ్యారు. గంగాధర్ పార్థివదేహానికి నివాళులు అర్పించి,గౌరవార్థం కాంగ్రెస్ జెండా కప్పారు.ఈ సందర్భంగా అంత్యక్రియ 10,000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు.శ్రీహరి రావుతో పాటుగా నిర్మల్ పురపాలక సంఘం అధ్యక్షులు గండ్రత్ ఈశ్వర్ ,నిర్మల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సోమ భీమ్ రెడ్డి ,నిర్మల్ పట్టణ అధ్యక్షులు నందెడపు చిన్ను,కొంతం గణేష్ తదితరులు ఉన్నారు.

# జిల్లా పరిధిలో చైనా మంజా నిషేదం

**- నిబంధనలకు విరుద్ధంగా చ్కైనా మాంజా విక్రయించిన, వినియోగించిన చట్టపరమైన చర్యలు - జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిదిలో తనిఖీలు**

**- జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల**

**నిర్మల్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్:**

చైనా మాంజా వాడడం వలన ప్రజలకు ,జంతువులకు ప్రాణాపాయం వాటిల్లే ప్రమాదం ఉన్నదని జిల్లా ఎస్పీ మంగళవారం పత్రిక ప్రకటనలో తెలియజేసారు. రాబోయే సంక్రాంతి పండగ సందర్భంగా చైనా మాంజ








ఎక్కువగా విక్రయించే దుకాణాల పై అధికారులు తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని, న్కైలాన్, సింథటిక్ దారాలతో తయారు చేసే ఈ చ్కైనా మాంజాలతో పర్యవరణానికి విపత్తుగా మారడంతో పాటు చైనా మాంజ వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని , చ్కైనా మాంజా విక్రయాలు, వినియోగంపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని అన్నారు. విక్రయించిన మాంజాతో ఎదైనా ప్రమాదం జరిగినట్లయితే విక్రయ దారులు కూడా అట్టి కేసుకు బాధ్యత వహించాల్సి ఉంటుంది.మరియు ఎవ్వరయిన ఈ సూచనలకు విరుద్దంగా చైనా మంజా నిలువచేసిన, అమ్మిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడును.ఎవ్వరి వద్దనైనా అట్టి చైనా మాంజా ఉన్నట్లయితే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుంది. అలాగే ఎవరైనా చ్కైనా మాంజా విక్రయిస్తున్న డయల్ 100 నంబర్‌కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలనీ జిల్లా ఎస్పీ ప్రజలకు సూచించారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడును. జిల్లా పరిదిలో అన్ని చోట్ల తనిఖీలు ప్రారంభం అయ్యాయి, ఎవరి షాపులో ఉన్నట్లయితే అట్టి యజమాని మీ దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్‌లో అప్ప చెప్పండి. అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలో విస్తృత తనిఖీలు చెప్పట్టడం జరుగుతుంది.

## విశ్వం అబాకస్ అండ్ వేదిక్ మాథ్స్ జిల్లా స్థాయిపోటీలు

**నిర్మల్ జనవరి 7, సూర్య మేజర్ న్యూస్**

విశ్వం ఎడ్యుటెక్ ఆధ్వర్యంలో అబాకస్ అండ్ వేదిక్ మాథ్స్ జిల్లా స్థాయి పోటీలు నిర్మల్ లోని మున్నూరు కాపు సంఘం లో విజయవంతంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా నుంచి 45 పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. అబాకస్ అండ్ వేదిక్ మాథ్స్ ఎగ్జామ్ లో పాల్గొన్న 500 మంది పిల్లల్లో ప్రథమ,ద్వితీయ బహుమతులలో 30 మంది పిల్లలు విజేతలుగా ఎంపికయ్యారు వీరు ఫిబ్రవరి 2 న జరిగే స్టేట్ లెవల్ లో పాల్గొంటారని విశ్వం ఎడ్యుటెక్ రీజనల్ హెడ్ వినాయక్,జోనల్ మేనేజర్ మారుతి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నిర్మల్ జిల్లా ఏ ఎస్పి ఉపేంద్ర రెడ్డి మరియు న్యూస్ జర్నలిస్ట్ విజయ్ ప్రసాద్ హాజరయ్యారు. అనంతరం ఉపేంద్ర రెడ్డి మాట్లాడుతూ పిల్లల్లో మాథ్స్ అంటే ఎంతో భయం ఉంటుందని ఈ అబాకస్ నేర్చుకోవడం వలన పిల్లల్లో సృజనాత్మక శక్తి, జ్ఞాపకశక్తి పెంపొందించేందుకే కాకుండా మాథ్స్ అంటే భయం వీడి ఉన్నతంగ యెదిగడానికి ఎంతగానో ఉపయోగపడుతుందని చెప్పారు. ఈ కార్యక్రమానికి విద్యార్థులు, ఉపాధ్యాయులు,ప్రిన్సిపాల్, తల్లిదండ్రులు హాజరయ్యారు.విశ్వం టీం లక్ష్మి నర్సయ్య,ఉమారాణి,మహేష్,రాహుల్,శివ,సాయి,స్రవంతి, సురేందర్,సాగర్,కిశోర్ తదితరులు పాల్గొన్నారు.







## చైనా మాంజాను విక్రయిస్తే కఠిన చర్యలు ఎస్ఐ శ్రీకాంత్

**సారంగాపూర్,జనవరి 7,సూర్య మేజర్ న్యూస్**

నిషేధిత చైనా మాంజాను విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ శ్రీకాంత్ హెచ్చరించారు. మంగళవారం




సారంగాపూర్ మండల కేంద్రంలో మాంజాను విక్రయిస్తున్న షాపులను తనిఖీ చేసి. ఆయన మాట్లాడుతూ ఈ మాంజాతో మనుషులకు, పక్షులకు ప్రమాదం పొంచి ఉందని చెప్పారు. దీనిపై అందరికీ అవగాహన ఉండాలని సూచించారు. ఎక్కడైనా ఈ చైనా మాంజా ను విక్రయిస్తే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. వీరితోపాటు ట్రైనీ ఎస్సై నవనీత్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, సిబ్బంది ఆకాష్, రమణ పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతపై ఆటో డ్రైవర్లకు అవగాహన సదస్సు

**సారంగాపూర్, సూర్య మేజర్ న్యూస్:**

రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా మంగళవారం సారంగాపూర్ మండల కేంద్రంలో ఆటో డ్రైవర్ల అందరికీ రోడ్డు



భద్రతపై ఎస్ఐ శ్రీకాంత్ అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని ఆటో డ్రైవర్లు మద్యం తాగి ఆటో డ్రైవింగ్ చేయకూడదని మరియు పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోరాదని సూచించారు. నిబంధనలు ఉల్లంగిస్తే చట్ట పరమైన చర్యలు తప్పవని తెలిపారు .ఈ కార్యక్రమంలో ట్రైనీ ఎస్సై నవనీత్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, సిబ్బంది ఆకాష్, రమణ పాల్గొన్నారు.

# మోటార్ సైకిల్ పై నుండి పడి వ్యక్తి మృతి

**సోన్, జనవరి 7 సూర్య మేజర్ న్యూస్:**

మోటార్ సైకిల్ పై నుండి రోడ్డుపై పడి వ్యక్తి మృతి చెందినట్లు ఎస్సై గోపి తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం గాంధీనగర్ గ్రామానికి చెందిన మృతుడు మోరే తిరుపతి(49) అనే వ్యక్తి సోమవారం మాదాపూర్ గ్రామ శివారులోని గోదావరి నదిలో చేపలు పట్టడానికి వెళ్లి, తిరిగి తన యొక్క మోటార్ సైకిల్ పై రాత్రి సమయంలో గాంధీనగర్‌కు వెళ్లుచుండగా మార్గమధ్యలో మాదాపూర్ సబ్ స్టేషన్ వద్దకు రాగానే మోరే తిరుపతి మోటర్ సైకిల్ ను అతివేగంగా నడపడం వల్ల, ఏవో జంతువులు అడ్డు రావడం వల్ల మోటర్ సైకిల్ మీద నుండి రోడ్డు పై పడిపోగా తన తలకు, ఛాతి వద్ద బలమైన గాయాలు కావడంతో అతనిని అంబులెన్స్ లో నిర్మల్ ప్రభుత్వా ఆసుపత్రికి తరలించగా అక్కడ డాక్టర్లు పరీక్షించి అతను చనిపోయినట్టు నిర్ధారించడం జరిగిందనీ, మృతునికి ఇద్దరు అబ్బాయిలు, ఇద్దరు అమ్మాయిలు ఉన్నారని, మృతుని భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ కే. గోపి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ఆదర్శ (మోడల్) పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**మందమర్రి, జనవరి 7, సూర్య మేజర్ న్యూస్.**

మండలంలోని తెలంగాణ ఆదర్శ (మోడల్) పాఠశాలలో 2025 - 26 సంవత్సరానికి గాను ప్రవేశాల కోసం దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ సారా తస్నీమ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 6వ తరగతిలో 100 సీట్లు, 7, 8, 9, 10 తరగతుల్లో ఖాళీగా ఉన్న సీట్లకు దరఖాస్తులు కోరడం జరుగుతుందని తెలిపారు. ప్రవేశం పరీక్ష కోసం ఈ నెల 6వ తారీకు నుండి దరఖాస్తులు ప్రారంభం అవుతాయని, చివరి తారీఖు ఫిబ్రవరి 28 లోగా ఆన్లైన్ వెబ్సైట్ ను సందర్శించి అంతర్జాలంలో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులకు 125 రూపాయలు, ఓసి లకు 200 రూపాయలు రుసుం చెల్లించాలన్నారు. దరఖాస్తు చేసుకున్న వారికి ఏప్రిల్ 13 తారీఖున ఉదయం 6 వ తరగతి విద్యార్థులకు, మధ్యాహ్నం 7 నుండి 10 తరగతులకు ప్రవేశ పరీక్ష నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.